


VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

Postal License No. VSP / 96/ 2021 - 23

visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 27 విశాఖపట్నం, 01 నవంబరు 2023 బుధవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00



ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు....

కొప్పల రామ్‌కుమార్

బీజేపీ నాయకులు


## వైభవంగా సిరిమానోత్సవం





విజయనగరం: ఉత్తరాంధ్ర కల్పవల్లి, విజయ నగరం ఇలవేలుపు శ్రీ పైడితల్లి అమ్మవారి సిరిమా నోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఆలయ సంప్రదాయాలు, ఆచారాలకు అనుగుణంగా ఉత్స వాన్ని మంగళవారం జిల్లా యంత్రాంగం ప్రశాం తంగా నిర్వహించింది. ఎప్పటిలాగే పాలధార, అంజలి రథం, తెల్ల ఏనుగు, బెస్తవారి వల ముందు నడవగా, శ్రీ పైడితల్లి అమ్మవారు మూడుసార్లు విజయనగరం పురవీధుల్లో

(మిగతా 2లో)

## ప్రజాభిమానాన్ని మరిచిపోను

### చంద్రబాబు





నేను కష్టంలో ఉన్నప్పుడు 52రోజులుగా తెలుగుప్రజలు రోడ్లపైకి వచ్చి సంఘీభావం తెలిపారు, పూజలు చేశారు.ఎపిలోనే కాకుండా తెలంగాణా, దేశవ్యాప్తంగా, ప్రపంచవ్యాప్తంగా తెలుగుప్రజలు నాపై చూపించిన అభిమానం జీవితంలో ఎప్పుడూ మరువలేను.

నేను చేసిన అభివృద్ధి కూడా ప్రజలకు తెలియజెప్పారు, ఫలాలు పొందినవారంతా సంఘీభావం తెలిపారు.ప్రపంచవ్యాప్తంగా లాభం పొందిన

(మిగతా 2లో)

## ఉక్కుమనిషికి ప్రధానిచే ఘన నివాళి




కేవడియా: రానున్న 25 ఏళ్ల భారత్‌కు అత్యంత ముఖ్యమైన కాలమని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ స్ఫూర్తితో ఈ దేశాన్ని సుసంపన్నదేశంగా మార్చాలని పేర్కొన్నారు. మంగళవారం గుజరాత్‌లోని కేవడియాలో పటేల్ జయంతిని పురస్క రించుకొని ఐక్యతా విగ్రహం వద్ద నివాళి అర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.. విపక్షాలపై విమర్శలు గుప్పించారు.

'బుజ్జగింపు రాజకీయాలు చేసేవారు భవిష్యత్తులో వచ్చే ప్రమాదాలను చూడలేరు. ఉగ్రవాదానికి మద్దతు

(మిగతా 2లో)

## పర్యావరణ పరిరక్షణ పై పాడేరు కలెక్టర్ సమావేశం



పాడేరు, (విశాఖ సమాచారమ్): జిల్లాలో కాలుష్య నియంత్రణ, వ్యర్థాల నియంత్రణకు సంబంధిత శాఖలన్నీ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. మంగళవారం పర్యావరణ పర్యవేక్షక జిల్లా స్థాయి కమిటీ సభ్యులతో నిర్వహించిన జూమ్ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణలో అటవీ, వైద్య, పంచాయతి రాజ్, గనులు, గ్రామీణ నీటి సరఫరా, కాలుష్య నియంత్రణ, పోలీసు, రవాణా శాఖలు కీలకమని, కాలుష్య నియంత్రణకు, పర్యావరణ పరిరక్షణకు ఆయా శాఖలు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. స్టేక్

(మిగతా 2లో)

## 2వ తేదీన నగరానికి మళ్ళీ ముఖ్యమంత్రి



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): నవంబర్ 2వ తేదీన జిల్లాలో రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డి పర్యటన విజయవంతం కావాలని, అందుకు అవసరమైన ఏర్పాట్లు గావించాలని జిల్లా కలెక్టర్ డా. ఏ.మల్లిఖార్జున జిల్లా అధికారులను ఆదేశించారు. ర్యాడిసన్ బ్లూ హెూటల్ లో నిర్వహించనున్న 25వ కాంగ్రెస్ మరియు 74వ కార్యనిర్వాహక సమావేశాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి హాజరుకానున్న నేపధ్యంలో మంగళవారం జిల్లా కలెక్టర్, పోలీస్ కమీషనర్ ఎ.రవిశంకర్, జివియంసి కమీషనర్ సిఎం. సాయికాంత్ వర్మలతో కలిసి ర్యాడిసన్ బ్లూ హెూటల్‌ని సందర్శించి,

(మిగతా 2లో)

## రైలు ప్రమాదంపై సమగ్ర విచారణకు జీవీఎల్ విజ్ఞప్తి



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఈస్ట్ కోస్ట్ రైల్వే జోన్‌లో రైలు భద్రతను మెరుగుపరిచేందుకు తన ప్రయత్నాలను కొనసాగిస్తూ, బిజెపి రాజ్యసభ ఎంపి శ్రీ జీవీఎల్ నరసింహారావు ఢిల్లీలో రైల్వే బోర్డు చైర్‌పర్సన్ శ్రీమతి జయవర్మ సిన్హాను కలిసి విశాఖపట్నం పార్లమెంటులోని కొత్తవలస దగ్గర జరిగిన రైలు ప్రమాదంపై సమగ్ర విచారణ జరిపించాలని కోరారు.

చైర్‌పర్సన్‌తో సమావేశమైన ఎంపీ జీవీఎల్ నరసింహారావు గత ఐదు నెలల్లో రెండు పెద్ద ప్రమాదాలు చోటు చేసుకున్న ఈస్ట్ కోస్ట్ రైల్వే జోన్‌లో రైలు భద్రతపై సమగ్ర సమీక్ష జరపాలని డిమాండ్ చేశారు.

ఈస్ట్ కోస్ట్ రైల్వే జోన్‌లో రైల్వే భద్రతను పటిష్టం చేసేందుకు అన్ని చర్యలు త్వరితగతిన తీసుకుంటామని ఛైర్‌పర్సన్ శ్రీమతి జయవర్మ సిన్హా ఎంపీ జీవీఎల్‌కు ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

## మొన్న టమోటా, నిన్న ఉల్లి, వెల్లుల్లి, నేడు అల్లం

- ఆకాశంలోకి ధరలు
- విశాఖ వాసులు బెంబేలు



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): పెరుగుతున్న నిత్యావసరాలు కూరగాయల ధరలతో విశాఖ నగరంలో సామాన్యుల పరిస్థితి దారుణంగా తయారైంది. ధరలు నియంత్రించడంలో మార్కెటింగ్ శాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. రైతుబజార్లలో రైతుల కన్నా దళారులు, అధికారుల సహాయంతో ఆధిపత్యం చెలాయిస్తున్నారు. బయట బజారు నుండి తీసుకువచ్చిన కూరగాయలను రైతుబజార్లలో విక్రయిస్తూ నాణ్యతలో లోపం ఉన్న కూరగాయలను రైతుబజార్లలో అదే ధరలకు విక్రయిస్తున్నారు. గత నెల రోజుల్లోనే ఉల్లి, టమాటా, బీన్స్, చిక్కుడు లాంటి కూరగాయలు ధరలు రెండింతలు నుండి మూడింతలకు పాకాయా అని మధ్యతరగతి గృహిణులు ఏ కూరగాయలు కొనుగోలు చేసి వండాలో అర్థంకాక తక్కువ ధరకు లభించే వాటినే ప్రతీరోజు వినియోగిస్తున్నారు. నిన్నటి వరకు దసరా పండుగలో పెరిగిన కూరగాయల ధరలు రేపు రానున్న దీపావళి, కార్తీకమాసం పండుగలలో మరింత పైకి ఎగబాకుతున్నాయి.

స్థానిక కోయంబేడు మార్కెట్లో దిగుమతులు తగ్గడంతో అల్లం ధర పెరిగింది. మార్కెట్‌కు కేరళ, కర్ణాటక, మధ్యప్రదేశ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల నుంచి ప్రతిరోజు 200 టన్నుల అల్లం దిగుమతి అవుతుండగా, ఆదివారం 130 టన్నులు దిగుమతి అయ్యింది. దీంతో కొత్త అల్లం కిలో రూ.80 నుంచి రూ.110, పాత అల్లం రూ.230, చిన్న ఉల్లి రూ.80 నుంచి రూ.120, బళ్లారి ఉల్లి రూ.50 నుంచి రూ.65, టమోటా కిలో రూ.35, రెండో రకం రూ.30, మూడో రకం రూ.25

(మిగతా 2లో)




# (మొదటి పేజీ తరువాయిలు)

## వైభవంగా సిరిమానోత్సవం

సిరిమాను రూపంలో ఊరేగి, భక్తులకు దర్శనమిచ్చారు. తన పుట్టినిల్లు విజయనగరం కోటవద్దకు వెళ్లి, రాజ కుటుంబాన్ని ఆశీర్వదించారు. ఈ అపూర్వ ఘట్టాన్ని ప్రత్యక్షంగా తిలకించిన భక్తులు పరవశించిపోయారు.

మంత్రి బొత్స సత్యనారాయణ ఆదేశాలకు అనుగుణంగా, డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి సూచనల మేరకు, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి మార్గదర్శకత్వంలో వివిధ ప్రభుత్వ శాఖలు సమన్వయంతో, కలిసికట్టుగా కృషి చేసి, ఉత్సవాలను విజయవంతం చేశాయి.

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ ఏడాది అమ్మవారి సిరిమానొత్సవాన్ని సకాలంలో పూర్తి చేశారు. మంత్రి బొత్స ఆధ్వర్యంలో మొదట్లోనే రాజకీయ పార్టీలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజా సంఘాలు, పురప్రముఖులతో సమవేశాన్ని నిర్వహించి, ఉత్సవాలపై వారి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని, దానికి అనుగుణంగా అమ్మవారి సిరిమాను పండుగను నిర్వహించారు.

ఉత్సవానికి అమ్మవారి సిరిమానును, ఇతర రథాలను ముందుగానే ఆలయం వద్దకు తీసుకురావడంతో, సాయంత్రం 4.37 నిమిషాలకు సిరిమాను రథోత్సవం ప్రారంభమయ్యింది. తోపులాటలు జరగకుండా, ఉత్సవానికి అంతరాయం కలుగకుండా పటిష్టమైన బారికేడ్లను ఆర్అండ్‌బి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. మున్సిపల్ సిబ్బంది ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలను నిర్వహించడమే కాకుండా, పలు చోట్ల తాత్కాలిక మరుగుదొడ్లను ఏర్పాటు చేశారు. త్రాగునీటి సదుపాయం కల్పించారు. వివిధ స్వచ్ఛంద సంస్థలు ఉచితంగా త్రాగునీరు, ఆహార పదార్థాలను పంపిణీ చేశారు. డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు , జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి రథాన్ని సిద్ధం చేసి సిరిమానోత్సవం త్వరగా ప్రారంభించేందుకు కృషి చేయడమే కాకుండా ముందుండి సిరిమాను నడిపించారు. ఉత్సవం పూర్తి అయ్యేవరకు పర్యవేక్షించారు.

కలెక్టర్ ఆదేశాలకు అనుగుణంగా, ఆర్‌డిఓ ఎంవి సూర్యకళ, పైడితల్లి ఆలయ ఈఓ సుధారాణి, మున్సిపల్ కమిషనర్ ఆర్. శ్రీరాముల నాయుడు, ఇతర అధికారులు, రెవెన్యూ, పోలీసు, మున్సిపల్, ఆర్అండ్‌బి, పైడిమాంబ దేవస్థానం, వైద్యారోగ్యశాఖ, సమాచార పౌర సంబంధాల శాఖ, ట్రాన్స్‌కో తదితర సుమారు 25 ప్రభుత్వ శాఖలకు చెందిన సిబ్బంది సమన్వయంతో కృషి చేసి, ఆలయ సంప్రదాయాలకు అనుగుణంగా ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించారు. వీరిని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ప్రత్యేకంగా అభినందించారు. సిరిమానోత్సవం, విజయనగరం ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించడంలో జిల్లా యంత్రాంగానికి సహకరించిన భక్తులకు, ప్రజలందరికీ కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా ఎస్పీ దీపికా పాటిల్ ఆధ్వర్యంలో పోలీసు శాఖ అందించిన సేవలు ప్రశంసలను అందుకున్నాయి. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా, ఉత్సవాన్ని ప్రశాంతంగా పూర్తిచేయడంలో పోలీసులు కీలక పాత్ర వహించారు. అత్యంత ఘనంగా జరిగిన అమ్మవారి సిరిమానోత్సవం సాయంత్రం 6 గంటలకు ముగిసింది.

**సిరిమానోత్సవాన్ని తిలకించిన ప్రముఖులు**

కన్నులకింపైన శ్రీ పైడితల్లి అమ్మవారి సిరిమానోత్సవాన్నిపలువురు ప్రముఖులు ప్రత్యక్షంగా తిలకించారు. జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ఆవరణలో మంత్రి బొత్స సత్యనారాయణ కుటుంబం ఆశీనులై ఉత్సవాన్ని తిలకించింది. ఆయనతోపాటుగా రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖామంత్రి గుడివాడ అమర్నాథ్, డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, ఎమ్మెల్సీ డాక్టర్ సురేష్ బాబు, ఎమ్మెల్యేలు శంబంగి వెంకట చినప్పలనాయుడు, బొత్స అప్పలనరసయ్య, కంబాల జోగులు ఇతర ప్రముఖులు, అధికారులు సైతం ఇక్కడినుంచే ఉత్సవాన్ని తిలకించారు.

మాన్సాస్ ఛైర్‌పర్సన్, పైడితల్లి ఆలయ ధర్మకర్త పూసపాటి అశోక్ గజపతిరాజు, వారి కుటుంబ సభ్యులు కోట బురుజు పైనుంచి సిరిమాను ఉత్సవాన్ని తిలకించి పరవశించారు.

## ప్రజాభిమానాన్ని మరిచిపోను

వారంతా చూపిన అభిమానంతో నా జీవితం ధన్యమైంది. ఇలాంటి అనుభూతి ఏ నాయకుడికి కూడా రాదు.

45సంవత్సరాల సుదీర్ఘ చరిత్రలో నేను ఏ తప్పుచేయలేదు, తప్పుచేయడానికి అనుమతించలేదు.

ప్రపంచవ్యాప్తంగా నాకు అండగా నిలచిన తెలుగు ప్రజలందరికీ పేరుపేరునా ధన్యావాదాలు.

నాకు సహకరించిన, సంఘీభావం తెలిపిన అన్ని రాజకీయ పార్టీలకు నా అభినం

**రోడ్డుమార్గాన ఉండవల్లికి బయలుదేరిన చంద్రబాబు!**

రాజమండ్రి కేంద్ర కారాగారం నుంచి విడుదలైన టిడిపి అధినేత చంద్రబాబునాయుడు రోడ్డుమార్గం ద్వారా ఉండవల్లిలోని నివాసానికి బయలుదేరారు.

రాజమండ్రి నుంచి చంద్రబాబు వేమగిరి, రావులపాలెం, పెరవలి, తణుకు, తాడేపల్లిగూడెం, భీమడోలు, దెందులూరు, ఏలూరు, హనుమాన్ జంక్షన్, గన్నవరం, విజయవాడ మీదుగా ఉండవల్లిలోని నివాసానికి చేరుకున్నారు.

## బుజ్జగింపు రాజకీయాలు చేసేవారు

ఇచ్చేవారికి అండగా నిలబడేందుకూ వెనకాడరు. కొంతమంది రాజకీయ నేతలకు సానుకూల అంశాలు కనిపించవు. వారు దేశ ఐక్యత కంటే సొంత లక్ష్యాలకే ప్రాధాన్యం ఇస్తారు' అని విపక్షపార్టీలపై మోదీ మండిపడ్డారు. అలాగే త్వరలో జరగనున్న పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు, 2024 సార్వత్రిక ఎన్నికల గురించి ప్రస్తావిస్తూ.. అలాంటి నేతలు దేశాన్ని విభజించడం ద్వారా ఎన్నికల్లో లబ్ధి పొందాలనుకుంటారని దుయ్యబట్టారు. వచ్చే 25 ఏళ్లలో భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా మార్చాలని, అందుకోసం పటేల్‌ను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి లక్ష్యాన్ని సాధించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆర్టికల్ 370 రద్దు గురించి ప్రస్తావిస్తూ.. కశ్మీర్, దేశం మధ్య అడ్డుగా ఉన్న ఆర్టికల్ 370 గోడ కూలిపోయిందని, ఈ విషయంలో సర్దార్ ఎక్కడున్నా సంతోషిస్తారని అన్నారు.

పటేల్ జయంతిని పురస్కరించుకొని గుజరాత్‌లో భారీ స్థాయిలో యూనిటీ డే పరేడ్‌ను నిర్వహించారు. సీఆర్‌పీఎఫ్ మహిళా సిబ్బంది చేసిన విన్యాసాలను వీక్షించారు. ఈ సందర్భంగా వారి ధైర్యసాహసాలను మోదీ అభినందించారు.

## కాలుష్య, వ్యర్థాల నియంత్రణకు సంబంధిత శాఖలు చర్యలు తీసుకోవాలి

హెూల్డర్స్ తో సమావేశాలు నిర్వహించి గ్రామ, మండల స్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలని, తరచూ సమావేశాలు నిర్వహించి చైతన్య పరచాలని సూచించారు. జిల్లా ఎన్విరాన్మెంటల్ ప్లాన్ సిద్ధం చేసుకుని తద్వారా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఇందులో పంచాయతి రాజ్ శాఖ కీలకమని, ఎప్పటి చెత్తను అప్పుడే తొలగించే విధంగా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు. ప్లాస్టిక్ నిర్వహణ, రి సైక్లింగ్, పారిశుధ్య నిర్వహణ, కాలుష్య నియంత్రణలపై పాడేరు, రంపచోడవరంలలో వర్క్ షాప్లు నిర్వహించి అవసరమైన శిక్షణలు ఇవ్వాలని ఆదేశించారు. అదృష్ట వశాత్తు మన జిల్లాలో అడవులు ఎక్కువగా ఉన్నందున, వాయు నాణ్యత బాగుందని, ఐనప్పటికీ వాయు, జల, ధ్వని, వాతావరణ కాలుష్యాలు క్రమేపీ తగ్గించాలని కోరారు.

లారీ ఓనర్ల సంఘంతో సమావేశమై ధ్వని కాలుష్యం తగ్గించటానికి సూచనలు చేయాలని ఆర్ టి ఓ లీలాప్రసాద్ ను ఆదేశించారు. నీటి కాలుష్యం తగ్గించటానికి తగు చర్యలు తీసుకోవాలని, ప్రకృతిసిద్ధంగా ప్రవహిస్తున్న వాగులు కాలుష్యం కాకుండా చర్యలు తీసుకోవాలని, ఆర్ డబ్ల్యు ఎస్ ఇ.ఇ లీలాకృష్ణను ఆదేశించారు. రసాయినిక కాలుష్యం తగ్గే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. సరైన అనుమతులు లేకుండా ఇసుక, గనుల తవ్వకాలపై దృష్టి సారించాలని మైన్స్ ఎడి జాన్ ను ఆదేశించారు. పర్యాటక సీజన్ ప్రారంభమైనందున ప్లాస్టిక్, ఇతర వ్యర్థాలు పర్యాటక ప్రదేశాలలో వదిలేయకుండా పర్యాటకులకు అవగాహన కల్పించాలన్నారు. కాలుష్య నియంత్రణకు ప్రతి ఒక్కరూ భాద్యత వహించాలని సూచించారు. మెడికల్ వ్యర్థాలను ప్రత్యేక రీతిలో సైక్లింగ్ చేసి ఎటువంటి కాలుష్యం లేకుండా, హాని కలగకుండా చర్యలు తీసుకోవాలని వైద్య ఆరోగ్య అధికారులను ఆదేశించారు.

మెడికల్ వ్యర్థాల నియంత్రణకు చర్యలు తీసుకుంటున్న మరిడి, ఇవిబి సంస్థల ప్రతినిధులతో మాట్లాడిన కలెక్టర్ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మెడికల్ వ్యర్థాలను నాలుగు కేటగిరీలలో సేకరించి వాటిని కాలుష్య నియంత్రణ మండలి మార్గ దర్శకాల ప్రకారం రి సైక్లింగ్ చేస్తున్నామని వారు వివరించారు. ఐతే సేకరణ స్థాయిలో సంబంధిత ఆసుపత్రుల సిబ్బంది అయా కేటగిరీల ప్రకారం వేరు చేయటం లేదని తద్వారా ఇబ్బందులు ఎదురవుతున్నాయని కలెక్టర్ దృష్టికి తీసుకు వచ్చారు. దానిపై స్పందించిన కలెక్టర్ ఆసుపత్రులు, లేబరేటరీల సిబ్బందికి తగు సూచనలు జారీ చేయాలని డిఎంహెచ్ఓ డా. జామల్ బాషాను ఆదేశించారు. ఆసుపత్రిలో చెత్త తరలించే ట్రాక్టర్ రాక ఆహార వ్యర్థాలు రోజుల తరబడి నిల్వ ఉండటం వల్ల ఇబ్బంది పడుతున్నామని డిసిహెచ్ డా. కృష్ణా రావు కలెక్టర్ దృష్టికి ఆసుపత్రిలో ఆహార వ్యర్థాలు తొలగించటానికి ఒక ట్రాక్టర్ కేటాయించాలని డిపిఓ కొండల రావును కలెక్టర్ ఆదేశించారు.

ఈ జూమ్ సమావేశంలో ఆయా శాఖల అధికారులు వారి వారి కార్యాలయాల నుండి పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం గావించాలి

సమావేశ ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. అంతర్జాతీయ స్థాయిలో జరిగే సమావేశాలు దృష్ట్యా నిర్వహణ పరమైన లోటుపాట్లు తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఇతర దేశాల నుండి మంత్రులు హాజరుకానున్నందున మర్యాదపూర్వకంగా నడుచుకోవాలని, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.

ఈ పర్యటన కార్యక్రమంలో జలవనరుల శాఖ కార్యనిర్వాహక ఇంజినీర్ ఉమేష్ కుమార్, భీమిలి రెవిన్యూ డివిజనల్ అధికారి భాస్కర్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. పి.జగదీశ్వరరావు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మొన్న టమోటా, నిన్న ఉల్లి, వెల్లుల్లి, నేడు అల్లం

నుంచి రూ.20కు విక్రయమయ్యాయి.

జిల్లాలో కూరగాయల ధరలు ఆకాశాన్నంటుతున్న నేపథ్యంలో గత కొన్ని వారాలుగా సరైన వర్షాలు కురవకపోవడం, వేడిగాలులు వీయడంతో కుటుంబ బడ్జెట్‌పై తీవ్ర ప్రభావం చూపుతోంది. అకాల వర్షాలు సరఫరా గొలుసును పిండేస్తున్న వివిధ కూరగాయల ఉత్పత్తిని తీవ్రంగా ప్రభావితం చేయగా, వేడిగాలుల పరిస్థితులు ఉద్యానవన పంటలపై ప్రభావం చూపాయి, ఫలితంగా దిగుబడి తక్కువగా ఉంది.

అంతేకాదు పెళ్లిళ్ల సీజన్ కావడంతో కూరగాయలకు డిమాండ్ పెరగడం, విద్యాసంస్థలు మళ్లీ తెరుచుకోవడంతో ధరలు ఆకాశాన్నంటడంతో వినియోగదారులకు రెట్టింపు కష్టాలు తప్పలేదు. "సరఫరా క్షీణత మరియు కూరగాయలకు డిమాండ్ పెరగడం ధరలు మరింత పెరగడానికి దారితీశాయి" అని నర్సింహ నగర్ రైతు బజార్ వ్యాపారి అభిప్రాయపడ్డారు.

గత 10 రోజులుగా రైతు బజార్లలో బీన్స్, సీసా, టమాటా, బెండకాయలు, ఇతర కూరగాయల ధరలు సరఫరా లేకపోవడంతో రెట్టింపు అయిన సంగతి తెలిసిందే. పది రోజుల క్రితం రూ.75/కేజీకి విక్రయించబడుతున్న బీన్స్ రిటైల్ ధర కిలో రూ. 130తో అగ్రస్థానంలో ఉల్లిపాయ కేజీ 60, తమటా 32, చిక్కుడు 70 ఉంది. అలాగే పుదీనా, కొత్తిమీర ధరలు కూడా గత రెండు వారాలుగా పెరిగాయి.

రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో వర్షాలు, వడగళ్ల వానల కారణంగా పంటలు రాక తగ్గడంతో పండ్ల ధరలు కూడా పెరిగాయి. వేసవి కూడా నిమ్మకాయలకు డిమాండ్ పెరగడానికి దారితీసింది, వీటిని ముక్క రూ.3కి బదులుగా రూ.5కి విక్రయిస్తున్నారు. గత వారం రోజుల్లో బాటిల్ గార్డ్ ధరలు రెండింతలు పెరిగి రూ.20 చొప్పున విక్రయిస్తున్నారు. దీంతో పాటు బెండకాయ, లేడీస్ ఫింగర్, పొట్లకాయ ధరలు కూడా పెరిగాయి

విశాఖపట్నం: స్థానిక కోయంబేడు మార్కెట్లో దిగుమతులు తగ్గడంతో అల్లం ధర పెరిగింది. మార్కెట్‌కు కేరళ, కర్ణాటక, మధ్యప్రదేశ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల నుంచి ప్రతిరోజు 200 టన్నుల అల్లం దిగుమతి అవుతుండగా, ఆదివారం 130 టన్నులు దిగుమతి అయ్యింది. దీంతో కొత్త అల్లం కిలో రూ.80 నుంచి రూ.110, పాత అల్లం రూ.230, చిన్న ఉల్లి రూ.80 నుంచి రూ.120, బళ్లారి ఉల్లి రూ.50 నుంచి రూ.65, టమోటా కిలో రూ.30, రెండో రకం రూ.25, మూడో రకం రూ.15 నుంచి రూ.20కు విక్రయమయ్యాయి.



## 10వ వార్డులో అన్నదాన కార్యక్రమం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖ తూర్పు నియోజకవర్గం పరిధిలో గల జీవీఎంసీ 10వ వార్డ్ ఇంద్రానగర్ యూత్ ఆధ్వర్యంలో దుర్గాదేవి పండుగ సందర్భంగా అన్నదాన కార్యక్రమానికి హాజరైన విశాఖ తూర్పు నియోజకవర్గం వైకాపా సీనియర్ నాయకులు అక్కరమాని వెంకట్రావు స్థానిక నాయకులు వరదరాజు, వైద నారాయణరావు, చిర్ర రాజకుమార్, కంటబోతు తులసి రామ్, స్థానిక ఇంద్రానగర్ యువత మధ్య ఎత్తున పాల్గొన్నారు.

**పంచాంగం**

బుధవారం 01-11-2023
శోభకృత్ నామ సంవత్సరము
దక్షిణాయణం శరదృతువు
ఆశ్వయుజ మాసం

తిథి : బ. చవితి రా. 10.42
నక్షత్రం : మృగశిర పూర్తి
వర్జ్యం : ప. 11.51 ల 01.30

# ఈ దశాబ్ధంలో మూడో ప్రమాదం



వాల్తేరు డివిజన్ ఒక దశాబ్దంలో మూడు ప్రధాన రైలు ప్రమాదాలను చూసింది.

ఇవన్నీ విజయనగరం జిల్లాలో జరిగాయి.

విజయనగరం జిల్లా కంటకపల్లి వద్ద ఆదివారం రెండు రైళు ఢీకొనడంతో రైలు బోగీలు పడిపోయాయి.

ఈస్ట్ కోస్ట్ రైల్వే పరిధిలోని వాల్టెయిర్ రైల్వే డివిజన్ గత దశాబ్దంలో (2013-2023) మూడు ప్రధాన రైలు ప్రమాదాలను చూసింది మరియు అవన్నీ విజయనగరం జిల్లాలో మరియు చలికాలంలో జరిగాయి.

నవంబర్ 2013లో, అలెప్పీ-బొకారో ఎక్స్‌ప్రెస్ రైలుకు ఎదురుగా వస్తున్న రాయగడ-విజయవాడ ప్యాసింజర్ మరో రైలు ఢీకొనడంతో 10 మంది ప్రయాణికులు మరణించారు.

నవంబర్ 2న గొట్లాం రైల్వే స్టేషన్ సమీపంలో ఈ ప్రమాదం జరిగింది. ఎస్1 కోచ్‌లో మంటలు చెలరేగుతున్నాయని పుకారు రావడంతో బొకారో ప్రయాణికులు ఎస్1, ఎస్2, ఎస్3 కోచ్‌ల నుంచి రైలు నుంచి దూకారు. రాయగడ వైపు వెళ్తున్న ప్యాసింజర్ రైలు పక్కనే ఉన్న రైల్వే ట్రాక్‌పై 9 మంది వ్యక్తులు కిందపడిపోయారు.

జనవరి 21, 2017న, జగదల్‌పూర్-విజయనగరం-భువనేశ్వర్ హిరాఖండ్ ఎక్స్‌ప్రెస్ (నం, 18448) కూనేరు స్టేషన్ (ఒడిశా సరిహద్దు సమీపంలో) సమీపంలో పట్టాలు తప్పింది. రైలులో ప్రయాణిస్తున్న 41 మంది మరణించగా, 68 మంది గాయపడ్డారు. రైల్వే ట్రాక్‌లోని ఖాళీల కారణంగానే ప్రమాదం జరిగినట్లు ప్రాథమిక విచారణలో తేలింది. ఈ సంఘటన రాత్రి 11.30 గంటల ప్రాంతంలో జరిగింది. రైలు భువనేశ్వర్ వైపు వెళుతున్నప్పుడు. మొత్తం తొమ్మిది కోచ్‌లు, ఇంజన్ పట్టాలు తప్పాయి.

ఆదివారం (అక్టోబర్ 29) రాత్రి విశాఖపట్నం-రాయగడ ప్యాసింజర్ రైలు విశాఖపట్నం-పలాస రైలును వెనుక నుంచి ఢీకొనడంతో కంకటపల్లి వద్ద తాజా రైలు ప్రమాదంలో 14 మంది ప్రయాణికులు మరణించారు.

# సివిల్స్ ఉచిత శిక్షణకు 65 మంది ఎంపిక



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** ఐటిడిఏ ఆధ్వర్యంలో ప్రాజెక్టు లక్ష్య పేరుతో గిరిజన యువతకు అందిస్తున్న సివిల్స్ ఉచిత శిక్షణకు 65 మంది అభ్యర్దులు ఎంపికయ్యారని సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి వి. అభిషేక్ స్పష్టం చేసారు. మంగళవారం ఆయన కార్యాలయంలో సివిల్స్ ఉచిత శిక్షణ ఫలితాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 156 మంది అభ్యర్దులు ఇంటర్వ్యూకు ఎంపికయ్యారని చెప్పారు. ఈ నెల 29 ,30 తేదీల నిర్వహించిన ఇంటర్వ్యూకు 150 మంది హాజరయ్యారని చెప్పారు. రెండవ దశ రాత పరీక్ష 100 మార్కులు, ఇంటర్వ్యూ 50 మార్కులకు నిర్వహించామన్నారు. రెండింటికి కలిసి 70 మార్కులు కటాఫ్ మార్కులు పెట్టామని చెప్పారు. 70 మార్కులు సాధించిన అభ్యర్దులను శిక్షణకు ఎంపిక చేసామని చెప్పారు. నవంబరు 1 వతేదీ నుండి విశాఖపట్నం యూత్ ట్రైనింగ్ సెంటర్లో ఆరు నుండి తొమ్మిది నెలలు శిక్షణ అందిస్తామన్నారు. గిరిజన యువతీ , యువకులు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించే విధంగా శిక్షణ అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఐ. కొండల రావు, ఎటిడబ్ల్యూఓ ఎల్. రజని తదితరులు పాల్గొన్నారు.




# విశాఖ సమాచారమ్

బుధవారం 01-11-2023


## నేడు ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం

1956వ సంవత్సరంలో పొట్టి శ్రీరాములు ఆమరణ నిరాహారదీక్ష చేసి ప్రాణత్యాగం చేసిన తరువాత ఉమ్మడి మద్రాసు రాష్ట్రం నుండి ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక రాష్ట్రంగా అవతరించగా నవంబరు 1వ తేదీని ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవంగా ప్రకటించి ఇంతకాలం వేడుకలు జరుపుకుంటున్నాం. కేసీఆర్ నిర్వహించిన ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం ఆందోళన కారణంగా 2014లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి తెలంగాణా ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడింది. దేశంలో ఉత్తరప్రదేశ్ అతిపెద్ద రాష్ట్రంగా ఉండగా, రాజస్థాన్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్‌లు తరువాత స్థానాలలో ఉన్నాయి. ఆపైన పెద్ద రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ఉండేది. కాలక్రమేణా ఆంధ్రప్రదేశ్ జనాభాలో తృతీయ స్థానానికి ఎదిగింది. 2014లో తెలంగాణా కొత్త రాష్ట్రంగా ఏర్పడి అవతరణ దినోత్సవంగా జూన్ 2వ తేదీని ప్రకటించుకోగా మిగిలిన ఆంధ్రప్రదేశ్‌కు అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జూన్ 2వ తేదీనే అవతరణ దినోత్సవంగా ప్రకటించారు.

ప్రజలు అధికారం ఇచ్చారు కదా అని నాయకులు తమ ఇష్టానుసారం రాష్ట్ర భవిష్యత్తును, స్థితిగతులను మార్చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి భౌగోళికంగానూ, మౌళికంగానూ ఎటువంటి మార్పులు లేకపోయినా, కేవలం ఒకభాగం విడిపోయినంత మాత్రాన నవంబరు 1వ తేదీన జరుపుకునే అవతరణ దినోత్సవాన్ని జూన్ 2వ తేదీకి చంద్రబాబు మార్పు చేయడం పాలకులు చేసిన పెద్ద తప్పుగా ప్రజలు భావించారు. అనంతరం 2019లో అధికారంలోకి వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అవతరణ దినోత్సవాన్ని మళ్లీ నవంబరు 1వ తేదీకి యధావిధంగా మార్చి ప్రజల మన్ననలు పొందారు.

చంద్రబాబు నాయుడు కొత్త (మిగిలిన) రాష్ట్రాన్ని ఎంతో ఉన్నతస్థాయికి తీసుకుపోవాలనే ఉద్దేశ్యంతో మోయలేని భారాన్ని ఎత్తుకొని అమరావతి అనే 32వేల ఎకరాల పథకానికి శ్రీకారం చుట్టారు. రాష్ట్రంలోనే అత్యంత ఫలవంతమైన ప్రదేశంగా గుర్తింపుపొంది ఎంతో నాణ్యమైన ఫలాలను పండించే అమరావతి ప్రాంతం చంద్రబాబు ఆలోచనల కారణంగా గడచిన 9 ఏళ్లుగా బీడుబారిపోయింది. అర్భకుడికి ఆకలి ఎక్కువ అన్నచందంగా ఆయన చేపట్టిన భారీ ప్రణాళికకు కావలసినంత సొమ్ము రాష్ట్ర ఖజానాలో లేనప్పటికీ కేంద్ర ప్రభుత్వం నూతన రాష్ట్ర రాజధాని నిర్మాణం కోసం 2500 కోట్లు కేటాయించింది. రైతులకు భూమికి సంబంధించిన పూర్తిసొమ్ము చెల్లించలేని పరిస్థితుల్లో ఆయన వారితో రకరకాల ఒప్పందాలు చేసుకొని ప్రపంచస్థాయి నగర నిర్మాణానికి ప్రణాళికలు రచించారు. సింగపూర్ సంస్థల ఇంజనీరింగ్ ద్వారా నల్లరేగడి నేలల్లో ఆకాశ హర్మ్యాలు నిర్మించేందుకు శంకుస్థాపనలు చేశారు. అంతా బాగుండి ఆయన మళ్లీ ముఖ్యమంత్రి అయి ఉంటే బహుశా ఆ నిర్మాణాలు వెలుగుచూసి ఉండేవి. తానే చిరకాల ముఖ్యమంత్రిగా ఉంటాననే విశ్వాసంతో చంద్రబాబు రచించిన ప్రణాళికా తదుపరి ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డికి రుచించలేదు. ఫలితంగా ఆయన అమరావతిని రాజధానిగా అంగీకరించలేదు. స్వతహాగా భవనాల నిర్మాత అయిన జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రంలోనే పెద్దనగరమైన విశాఖపట్నాన్ని రాజధానిగా చేసుకొని పరిపాలించాలని భావించారు. అయితే అమరావతి రైతుల ఆందోళన కారణంగా నేటివరకు అది ఫలించలేదు.

నేతలు ఆత్మవిశ్వాసంతోనో, అమితవిశ్వాసంతోనో చేపడుతున్న కార్యక్రమాలకు రాష్ట్ర ఖజానా ఎప్పుడో ఖాళీ అయిపోయింది. భిన్నతత్వాల నేతల ఆలోచనలను పార్టీల కార్యకర్తలు అర్థం చేసుకున్నారేమోగాని ప్రజలు, పారిశ్రామికవేత్తలు, రైతులు, వాణిజ్యవేత్తలు, అవగాహన చేసుకోలేకపోతున్నారు. ఫలితంగా రాష్ట్రంలో అయోమయ స్థితి నెలకొంది. వివిధ కష్టతరమైన మార్పులు ప్రజలను ముందుకువెళ్లనివ్వడం లేదు.

ప్రభుత్వపెద్దల వ్యవహారశైలి అనేక వర్గాల ఆదాయార్జనాపరులకు అంతబట్టని కారణంగా రాష్ట్రంలో పైన చెప్పబడిన రంగాలలో నగదు లావాదేవీలు, వ్యాపార లావాదేవీలు, ఇతర రకాల ఆర్థిక వ్యవహారాలు అస్థవ్యస్థంగా తయారయ్యాయి. ప్రభుత్వం అప్పోసప్పో చేసి పేద, మధ్యతరగతి ప్రజలకు వివిధ రకాలుగా మద్దతు ఇస్తున్నప్పటికీ కాంట్రాక్టు రంగం, పారిశ్రామిక రంగం ఆర్థికలోటుతో కృంగిపోయింది. ప్రపంచాన్ని గడగడ లాడించిన కరోనా మహమ్మారి కారణంగా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమైంది. ఉపాధికల్పనా రంగం పూర్తిగా నష్టాలలో కూరుకుపోయింది. బ్యాంకు అధికారుల మొండి వైఖరి కారణంగా వివిధ పరిశ్రమలకు, వాణిజ్య సంస్థలకు అందవలసిన కేంద్రప్రభుత్వ సహాయం అందలేదు. అయినప్పటికీ జగన్ ప్రభుత్వం నూతనంగా పారిశ్రామికాభివృద్ధికి, పర్యాటకాభివృద్ధికి నూతన బాటలు వేసింది. ప్రతీసారి ప్రభుత్వాలు మారుతుంటే ఆయా పథకాలు ఎక్కడికక్కడే ఆగిపోవడం రాష్ట్ర అభివృద్ధికి ఆటంకంగా మారుతుంది. రాష్ట్రంలో ప్రజలను ఆనందంగా ఉంచడంలో ఒరిస్సా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ దేశంలోనే ఖ్యాతిగాంచారు. ఆయన విధానాలు బడుగు బలహీనవర్గాలకు ఊపిరిపోశాయి. మన రాష్ట్రంలో కూడా అటువంటి సుఖసంతోషాలను ప్రజలు కోరుకుంటున్నారు. నేడు 67వ ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవాలను జరుపుకుంటున్న ఆంధ్రులందరూ తమ ఆర్థిక, సామాజిక స్థితిగతులను పెంపొందించుకోగలరని ఆశిద్దాం.

## సత్యం గెలిచింది... అన్యాయం ఓడింది-దిన్ బాబు



రాంబిల్లి, (విశాఖ సమాచారమ్): తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు స్కిల్ డెవలప్మెంట్ కేసు నుంచి సుప్రీంకోర్టు మధ్యంతర భైలు మంజూరు చేయడాన్ని స్వాగతిస్తూ రాంబిల్లి మండల పార్టీ అధ్యక్షులు వసంతవాడ దినుబాబు ఆధ్వర్యంలో మంగళవారం నాడు మండల కేంద్రమైన రాంబిల్లిలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొని బాణసంచా కాల్చి మిఠాయిలు పంచి సంబరాలు చేసుకున్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 53 రోజులుగా అక్రమంగా నిర్బంధించిన చంద్రబాబు నాయుడుకు మధ్యంతర బెయిలు రావడం శుభ పరిణామమని, ఎప్పటికైనా న్యాయం గెలవాలని పోరాటం చేశామని, న్యాయమే గెలిచిందన్నారు.ఇక నుంచి తెలుగుదేశం పార్టీ కార్యక్రమాలను జెట్ స్పీడ్ తో ప్రజలు ముందుకు తీసుకువెళ్లి రానున్న ఎన్నికల్లో చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి చేయడమే ధ్యేయంగా మండల టీడీపీ నాయకులమంతా పనిచేస్తామని,దీనిలో భాగంగానే నాయకులు,కార్యకర్తలు స్వచ్ఛందంగా స్వతంత్రంగా తరలివచ్చి బాణసంచా కాల్చి సంబరాలు చేసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు రఘురాజు,క్లస్టర్ ఇన్చార్జిలు చౌడపల్లి సత్యనారాయణ, చిట్టిబాబు, ఆదిరెడ్డి రవిరాజు, మాజీ సర్పంచ్ రమణ, బలరాం, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాబు షూరిటీ..భవిష్యత్ గ్యారెంటీపై సమావేశం



యలమంచిలి, (విశాఖ సమాచారమ్): మాజీ ఎంపీ పప్పల చలపతిరావు, నియోజవర్గ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు ఆదేశాల మేరకు మంగళవారం నాడు మాజీ ఎంపీపీ కొలకలూరు విజయరామ రాజు ఆధ్వర్యంలో మండలంలో గల పురుషోత్తపురం గ్రామంలో ఆయన ఇంటి వద్ద యలమంచిలి టిడిపి మండల, మున్సిపాలిటీ నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా విజయబాబు మాట్లాడుతూ స్కిల్ డెవలప్మెంట్ కేసులో అరెస్టైన చంద్రబాబునాయుడుకి 53 రోజుల తర్వాత మధ్యంతర బెయిల్ రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అలాగే ఓటర్ లిస్టులు ప్రతి గ్రామానికి మున్సిపాలిటీలో వార్డులకి పంపిణీ చేశారు.నేటి మండల, మున్సిపాలిటీ పరిధిలో నిర్వహించనున్న బాబు షూరిటీ...భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంపై 45 రోజులు ప్రతి గ్రామంలోనూ ప్రతి ఇంటికి వెళ్లి కార్యకర్తలు అందరూ తెలియపరచాలని ఓటర్ లిస్టులు బూత్ ల వారిగా తనిఖీ చేయాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ యిత్తంశెట్టి నాయుడు, యూనిట్ ఇంచార్జ్ ఊడి రామకృష్ణ, రెడ్డి నానాజీ, ఏటికొప్పాక గ్రామం నుండి వైస్ సర్పంచ్ కర్రి సింహాచలం, ధారా పోలిశెట్టి,మాజీ సర్పంచ్ గెంజి శ్రీనివాసు, మున్సిపాలిటీ నుండి క్లస్టర్ బొద్దపు రమణ, మాజీ కౌన్సిలర్లు పండూరి శ్రీనివాసరావు, గంగాధర్ పైడియ్య, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## ఏఐటీయూసీ 104వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



యలమంచిలి, (విశాఖ సమాచారమ్): ఎఐటియుసి 104వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో భాగంగా యలమంచిలి పట్టణ మున్సిపల్ కార్యాలయం మున్సిపల్ కార్మికులతో కలిసి మంగళవారం నాడు రాష్ట్ర సమితి సభ్యులు గనిశెట్టి ఏసుదాస్ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1920 అక్టోబరు 31న ముంబాయి నగరంలో ఎఐటియుసి ఆవిర్భావం జరిగిందన్నారు.ఎఐటియుసి తొలి అధ్యక్షునిగా లాలాలజపతిరాయ్ ఎన్నికయ్యారన్నారు. వందేళ్ళకు పైబడిన కార్మికోద్యమ పోరాటాల చరిత్ర ఏఐటీయూసీ దన్నారు. కార్మికులు యూనియన్లు పెట్టుకునే హక్కు నుంచి కనీసవేతనాలు, నిర్ణీత పనిగంటలు, పి. ఎఫ్, బోనస్ లాంటి అనేక కార్మిక చట్టాలను సాధించి కార్మికులను బానిసత్వం నుంచి విముక్తి చేసిన ఘనత ఏఐటీయూసీ దేనన్నారు. దేశ స్వాతంత్ర్యోద్యమ పోరాటంలో ఏఐటీయూసీ వీరోచిత పాత్ర నిర్వహించిందన్నారు.ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు వై.నూకరాజు, సి.హెచ్. వెంకట రమణ, డి. మహేష్, వై. దుర్గారావు, వై.నాగరాజు,కార్మికులు పాల్గొన్నారు.

## హరిపురం, కట్టబోలు గ్రామాల్లో జిల్లా కలెక్టర్ సుడిగాలి పర్యటన



యలమంచిలి, (విశాఖ సమాచారమ్): మండలంలో మంగళవారం జిల్లా కలెక్టర్ రవి సుభాష్ పఠాన్ శెట్టి సుడిగాలి పర్యటన చేశారు.హరిపురం, కట్టుబోలు గ్రామ సచివాలయ పరిధిలో జగనన్న కాలనీ నాడు-నేడు పనుల్లో భాగంగా అంగన్‌వాడీ కేంద్రాల నిర్మాణం, పీహెచ్‌సీలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులతో సమీక్ష నిర్వహించారు. జగనన్న కాలనీలో ఇల్లు కట్టని లబ్ధిదారులకు మూడు సార్లు నోటీసులు ఇచ్చి, వేరే వారికి కేటాయించి, సకాలంలో పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ, హౌసింగ్ అధికారులను ఆదేశించారు. నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ భవనాలు త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు. రీ సర్వే ప్రొగ్రస్ గురించి తహసీల్దార్‌ను, వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో తాశీల్దార్ పి.భాగ్యవతి, ఎంపీడీవో కె.ఎస్.కొండలరావు, ఈవోపీఆర్డీ,జెడ్పిటిసి దూళి నాగరాజు,ఎంపీపీ జి.శిరీషా శ్రీనుబాబు,హరిపురం సర్పంచ్ దూళి అప్పారావుబుజ్జి,మాజీ సర్పంచ్ దూళి సూర్య చంద్రరావు, కట్టబోలు సర్పంచ్ బాబురావు మండల,గ్రామ స్థాయి అధికారులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇందిరా గాంధీ 39 వ వర్ధంతి వేడుకలు



యలమంచిలి, (విశాఖ సమాచారమ్): నియోజకవర్గ కేంద్రమైన యలమంచిలిలో భారతదేశ మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ 39 వ వర్ధంతిని యలమంచిలి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కో-కన్వీనర్ రావి రామ సత్యం ఆధ్వర్యంలో మంగళవారం నాడు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఇందిరా గాంధీ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం పేదలకు వస్త్రదానం చేసారు.ఈ సందర్భంగా యలమంచిలి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కో-కన్వీనర్ రావి రామ సత్యం మాట్లాడుతూ భారతదేశం కోసం ప్రాణ త్యాగం చేసిన వీర వనిత,ఉక్కు మహిళ ఇందిరా గాంధీ అని కొనియాడారు. అంతే కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే ఆంధ్ర రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం తీసుకొనిరావడానికి కార్యకర్తలంతా కృషిచేయాలని ఆయన పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో రాంబిల్లి, యలమంచిలి, అచ్యుతాపురం,మునగపాక మండలాల నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

యలమంచిలి, (విశాఖ సమాచారమ్): 220కెవి బ్రాండెక్స్ సబ్ స్టేషన్ పరిధిలో మరమ్మత్తుల నిమిత్తం నేడు యలమంచిలి, ఎస్.రాయవరం మండల్లాలో వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ లకు విద్యుత్ ను ఉదయం 8గం.ల నుండి సాయంత్రం 5 గం.ల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేయనున్నట్లు విద్యుత్ అధికారి ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ కె.రాజశేఖర్ మంగళవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ సరఫరా నిలుపుదల చేసే ప్రదేశాలలో అవకాశం ఉన్న చోట ప్రత్యామ్యాయంగా ఉదయం 6 గం.ల నుండి 9 గం.ల వరకు అలాగే మధ్యాహ్నం 2 గం.ల నుండి సాయంత్రం 6 గం.ల వరకు వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ లకు విద్యుత్ సరఫరా చేస్తామన్నారు.ఈ విషయాన్ని వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.




# పట్టణ ప్రజల సమస్యలను పట్టించుకోని ప్రజా ప్రతినిధులు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** నాలుగు సంవత్సరాల నుంచి పట్టణ ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న స్థానిక ప్రజాప్రతినిధులకు చీమకుట్టినట్టయినా లేదని ప్రజా సంఘాల నేతలు విమర్శించారు.

మున్సిపల్ ఆఫీస్ లో ఉన్న కంపోస్ట్ యార్డ్ వల్ల చుట్టుపక్కల ప్రజలే కాకుండా స్థానిక మున్సిపల్ హైస్కూల్ విద్యార్థులు చాలా అనారోగ్యానికి గురి అవుతున్నారనీ ఎన్నిసార్లు విన్నపాలు చేసిన స్థానిక శాసనసభ్యుడు పార్లమెంట్ సభ్యురాలు పట్టించుకోవడంలేదని విమర్శించారు. అలాగే జీవీఎంసీ అధికారులు తీరుపై అనకాపల్లి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ విల్లూరి పైడారావు మాజీ మున్సిపల్ కౌన్సిలర్ బొడ్డేడ అప్పారావు ప్రజాసంఘాల నాయకుడు బట్టా చిన్ని యాదవ్ అనకాపల్లి జోనల్ కమిషనర్ కు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. కంపోస్ట్ యార్డ్ వలన పరిసర ప్రాంతాల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందుల దృష్ట్యా తక్షణ కంపోస్ట్ యార్డ్ ని తరలించాలని కోరారు.రోజుకి ఒక గంట మాత్రమే ప్రజలకు మంచినీరు ఇస్తున్నారని అది కూడా బురదతో కూడిన నీరు అప్పుడప్పుడు సరఫరా చేస్తున్నారని దీనివలన ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని కనీసం రోజుకి ఉదయంమూడు గంటలు సాయంత్రం మూడు గంటలకు మంచినీరు కుళాయిల ద్వారా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.కాలువలలో సిల్ట్ పూర్తిగా తొలగించాలని , దుర్గంధ పూరితంగా ఉన్న రావుగోపాల్ రావు స్టేడియం రోడ్డు కాలువలు శుభ్రం చేయించాలని అన్నారు. మంత్రి ఎంపీ బాధ్యత తీసుకొని సమస్యలను పరిష్కరించాలని ప్రజాసంఘాల నాయకులు కోరారు, ఈ కార్యక్రమంలో నేషనల్ ఫారం సోషల్ జస్టిస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సూది కొండ మాణిక్యాలరావు, అబ్దుల్ కలాం సేవా సంస్థ వ్యవస్థాపక చైర్మన్ అళ్ల ప్రవీణ్ కుమార్, అంబేద్కర్ సేవా సమితి జిల్లా కోఆర్డినేటర్ బండి అప్పారావు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ బొబ్బిలి గోవింద రాజులు, ఆర్యవైశ్య సంఘం నాయకులు బొడ్డు సోమరాజు, యాదవ సంక్షేమ సంఘం నాయకులు బరిణికాన సూరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

# వల్లభాయ్ పటేల్ ధార్మికతే జాతీయ ఐక్యమత్యానికి స్ఫూర్తి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** సర్దార్ వల్లభాయ్ పటేల్ ధార్మికతే జాతీయ ఐక్యమత్యానికి స్ఫూర్తి అని జివిఎంసి కమిషనర్ సిఎం సాయికాంత్ వర్మ పేర్కొన్నారు మంగళవారం ఆయన ఆర్కే బీచ్ కాళీమాత దేవాలయం సమీపం లో దేశనాయకులు సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని అక్టోబరు 31న జాతీయ సమైక్యతా దినోత్సవం సందర్భంగా విశాఖ ఇండియన్ కోస్ట్ కార్డు ఆధ్వర్యంలో 55కె రన్ ఫర్ యూనిటీ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా పాల్గొని ఇండియన్ కోస్ట్ గార్డ్ డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్ ఎస్. బి. మిశ్రా తో కలిసి జెండా ఊపి 5కె రన్ ప్రారంభించారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆశయాలే స్ఫూర్తిగా దేశ ఐక్యమత్యం, సమగ్రత, భద్రతను కాపాడుకోవడం కోసం ఆయన ఎంతో కృషి చేశారని, ఆయన ఆశయాలను ఆదర్శంగా యువతీ యువకులు తీసుకొని జాతీయ సమైఖ్యతకు అంకిత భావంతో ఐక్యమత్యం కావాలని కమిషనర్ పిలుపునిచ్చారు. స్వాతంత్రం వచ్చిన తర్వాత సంస్థానాలను భారతదేశంలో విలీనం కావడానికి ఆయన ఎంతో కృషి చేశారని దాని ఫలితంగా జునాగఢ, హైదరాబాద్ లాంటి సంస్థానాలు భారతదేశంలో విలీనమయ్యాయి అని తెలిపారు. రాజ్యాంగ రచనలో ఆయన పాత్ర ఎనలేనిదని, ప్రాథమిక హక్కులు కమిటీకి చైర్మన్ గా పనిచేశారని, భారత స్వాతంత్రం అనంతరం దేశానికి హోం శాఖామంత్రిగా, భారత ఉప ప్రధాన మంత్రిగా దేశానికి సేవలు అందించడం తో పాటు దేశ సమైఖ్యతకు ఆయన ఎంతో కృషి చేశారని కొనియాడారు. ఈ 5కె రన్ లో పాల్గొన్న యువత యువకులు " ఐ సపోర్టు ఎకో వైజాగ్" ప్లకార్డులను పదర్శించి రన్ లో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో ఇండియన్ కోస్ట్ గార్డ్ డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్ యోగేంద్ర ధాకా, ఎస్.కె భారత్రీయ ఇండియన్ కోస్ట్ గార్డ్ ఇతర సిబ్బంది ప్రతినిధులు పాల్గొన్నారు.

# కన్న కొడుకునే హతమార్చిన తల్లి

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** నగరంలో దారుణం చోటుచేసుకుంది. తన అక్రమ సంబంధానికి అడ్డుగా ఉన్నాడని ఆ కసాయి తల్లి కన్న కొడుకునే హతమార్చింది. భార్యాభర్తలు దూది దొరబాబు, దూది మణిలకు ఇద్దరు కుమారులు. నిందితురాలికి కాకినాడకు చెందిన పనస కుమార్‌తో అక్రమ సంబంధం ఏర్పడింది. ఈ క్రమంలో ఆమె మూడేళ్ల చిన్న కుమారుడు అడ్డుగా ఉన్నాడని భావించి నీటి సంపులో తోసేసింది. భర్త దొరబాబు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న గాజువాక పోలీసులు విచారణ చేపట్టారు. తన అక్రమ సంబంధానికి అడ్డుగా ఉన్నాడనే కోపంతో నీటి సంపులోకి తోసేసినట్టు విచారణలో వెల్లడైంది. దీంతో నిందితులను అరెస్టు చేసిన పోలీసులు రిమాండ్‌కు తరలించారు. పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

# నౌకాదళంలో మహిళలకు మంచి అవకాశాలు



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** దేశంలో నేవి ద్వారా మహిళలకు మంచి భవిష్యత్ అవకాశాలు ఉన్నాయని, విద్యార్థి స్థానం నుండే ప్రణాళికతో అడుగులు వేస్తూ సుస్థిరమైన స్థానాన్ని అందిపుచ్చుకోవాలని నౌకాదళ అధికారి సజీవకుమార్ తెలియజేసారు.

భీమిలిలో ఉన్న కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సమగ్ర సర్వ శిక్ష అభియాన్ అడిషనల్ ప్రొజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసరావుతో కలసి ఆయన సందర్శించి, విద్యార్థినులకు తగు సూచనలు ఇచ్చారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో మగవారితో సమానంగా మహిళలు కూడా ఉన్నతమైన భవిష్యత్ కోసం ప్రణాళికలు రూపొందించు కుంటూ ఎన్నో అవకాశాలను సద్వినియోగం చేసుకుంటున్నారని అన్నారు. దానికి తగ్గట్టే ప్రభుత్వాలు కూడా మహిళల సాధికారత కోసం బడ్జెట్లో కేటాయింపులు చేస్తున్నారని అన్నారు. అదేవిధంగా నౌకాదళంలో కూడా మంచి అవకాశాలు ఉన్నాయని అన్నారు. ఇంటర్మీడియట్ పూర్తి అయిన తరువాత సరైన ప్రణాళికతో అడుగులు వేస్తే తప్పకుండా నేవిలో కూడా అద్భుత అవకాశాలు ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఏపీసీ శ్రీనివాసరావు మాట్లాడుతూ భీమిలి కస్తూరిభా విద్యార్థినులు అన్ని రంగాల్లో అత్యద్భుత ప్రతిభ కనబరుస్తున్నారని అన్నారు. ఇప్పటినుండే ప్లాన్ ప్రకారం ప్రయత్నాలు చేయాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఈనెలలో గుంటూరు జిల్లా మేడికోడూరు మండలం, జిల్లా పరిషత్ పాఠశాలలో జరిగిన రాష్ట్రస్థాయి అండర్ 14 టెన్నిస్ బాల్ క్రికెట్ పోటీల్లో విజేతగా నిలిచిన భీమిలి కస్తూరిభా పాఠశాల టీమ్ కు అభినందనలు తెలియజేసారు. జిసిడిఓ కలీషా బేగం మాట్లాడుతూ విద్యార్థినులకు తగిన ప్రోత్సాహం అందించడంలో ఏపిసి శ్రీనివాసరావు ఎప్పుడు ముందుంటారని అన్నారు. ఈ సందర్భంగా ఇటువంటి మంచి కార్యక్రమం ద్వారా విద్యార్థినులకు ఉత్తమ భవిష్యత్ కోసం సూచనలు ఇచ్చిన నౌకాదళ అధికారి సజీవకుమార్ కి, ఏపీసీ శ్రీనివాసరావుకి మరియు జిసిడిఓ కలీషా బేగంకి హృదయ పూర్వక ధన్యవాదములు అని ప్రిన్సిపాల్ గంగా కుమారి అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

# ప్రాధాన్యత భవనాలు వేగంగా పూర్తి చేయాలి



**అనకాపల్లి (రాంబిల్లి), (విశాఖ సమాచారమ్):** ప్రభుత్వ ప్రాధాన్యతా భవనాల నిర్మాణాలు వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన రాంబిల్లి మండలం హరిపురం, కట్టుబోలు గ్రామాలలో పర్యటించి సచివాలయ భవనాలు వెల్నెస్ సెంటర్లు, రైతు భరోసా కేంద్రాల నిర్మాణాలను పరిశీలించారు. భవనాలన్నీ వీలైనంత వేగంగా పూర్తి చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో జరుగుతున్న పనులను ఎప్పటికప్పుడు పై అధికారులు తెలియజేయాలని, తప్పుగా రిపోర్టులు సమర్పించిన వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ పర్యటనలో పంచాయతీరాజ్ ఈఈ, తాసిల్దార్ భాగ్యవతి, ఎంపీడీవో కొండలరావు, ఇతర ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా పీలా వారి గౌరీ పరమేశ్వరుల నిలుపుదల మహోత్సవం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక గరపాలెంలో ప్రసిద్ధి చెందిన శ్రీ వినాయక గౌరీ సేవా సమితి, శ్రీ పీలా వారి గౌరీ పరమేశ్వరుల అమ్మవారి నిలుపుదల మహోత్సవం ఘనంగా జరిగింది. కోటవీధి లోఉన్న శ్రీ భోగ లింగేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీగౌరీ పరమేశ్వరి విగ్రహానికి ప్రత్యేక పూజలు, అలంకరణ చేసి అమ్మవారిని ఊరేగింపుగా ఆలయానికి తీసుకువచ్చారు. ప్రతి ఏడాది వలె ఈ ఏడాది కూడా గౌరీ పరమేశ్వర ఉత్సవాలు అత్యంత ఘనంగా నిర్వహిస్తామని ఉత్సవ కమిటీ సభ్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో. ఆలయ గౌరవ అధ్యక్షులు కొణతాల రఘునాథ్, శాశ్వత చైర్మన్ భీమర శెట్టివరాహ నూకరాజు, అధ్యక్షులు బీమరశెట్టి శ్రీనివాసరావు, కార్యదర్శి బుద్ధ బల్లమ్మ నాయుడు, కోశాధికారి బీమరశెట్టిలక్ష్మీనారాయణ, భవ్యశ్రీ డెవలపర్స్ అధినేత కాండ్రేగుల నాయుడు, బుద్ధ శ్రీనివాసరావు, కొణతాల కృష్ణ, బుద్ధ శివ,ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కఠిన ఆంక్షలు.. రాజమండ్రి సెంట్రల్ జైలు వద్ద ఉద్రిక్తత



మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. కాసేపట్లో చంద్రబాబు జైలు నుంచి విడుదల కానున్నారు. ఈ క్రమంలో రాజమండ్రి సెంట్రల్ జైలు వద్దకు వస్తున్న తెలుగుదేశం పార్టీ నేతలు అందరిని పోలీసులు అడ్డుకుంటున్నారు. చంద్రబాబు నాయుడుని చూడకుండా అడ్డుకోవడంపై నేతల తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు. 144 సెక్షన్ పేరుతో ఎందుకు వేధిస్తున్నారని నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కచ్చితంగా చంద్రబాబు వెంట రావులపాలెం వరకు వెళ్లి తీరుతామని తెలుగుదేశం పార్టీ నేతలు చెబుతున్నారు.

మరోవైపు రాజమండ్రి సెంట్రల్ జైలు సమీపంలో పోలీసులు కఠిన ఆంక్షలు విధించారు. కిలోమీటర్ మేర పోలీసుల ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. రోడ్డుకి అడ్డంగా బారికేడ్లు ఏర్పాటు చేసి వాహనాల రాకపోకలను నిలిపివేశారు. టీడీపీ నేతలను అడగడుగునా పోలీసులు అడ్డుకుంటున్నారు.

# మాటలకందని విషాదం రైలు ప్రమాదంతో అంతటా ఆవేదన



సింగంపల్లి మధుసూదనరావు (అలియాస్) నాయుడు (పాతచిత్రం)



రైల్వేగార్డు ఎం.శ్రీనివాసరావు (పాతచిత్రం)

ఉత్తరాంధ్ర జిల్లాల ప్రజలకు సుపరిచితమైన రెండు రైళ్లు ఢీకొన్న ఘటన అంతటా కలకలం రేపింది. విజయనగరం జిల్లాలో ఆదివారం రాత్రి కంటకాపల్లి-అలమండ మధ్య జరిగిన ఈ దుర్ఘటన పలు కుటుంబాల్లో విషాదం నింపింది. ఉద్యోగ, వ్యాపార, విద్యావసరాల నిమిత్తం నిత్యం విశాఖకు రాకపోకలు సాగించే వందలాది మంది నిత్యం ఈ రైళ్లలోనే ప్రయాణిస్తుంటారు. ఆదివారం సెలవు నేపథ్యంలో రద్దీ చాలా తక్కువగా ఉంది. లేదంటే... ఎలా ఉండేదోనని ఆ ఘటనను తలచుకొని భయభ్రాంతులకు గురవుతున్నారు. ఘటన తరువాత అధికారులు ట్రాక్‌లకు మరమ్మతులు చేసి రైళ్ల రాకపోకలను పునరుద్ధరించారు. ఈ క్రమంలో రైల్వే యంత్రాంగానికి స్థానిక గ్రామాల ప్రజలు పలు రూపాల్లో సాయం అందించారు. బాధితులకు సేవలు చేశారు.



**ఆ ఆనందం అంతలోనే ఆవిరి.**

ఉద్యోగంలో పదోన్నతి వచ్చిందని ఆనందంగా ఉన్న ఆ కుటుంబం అంతలోనే విషాదంలో మునిగిపోయింది. పి.తంగేడు గ్రామానికి చెందిన లోకోపైలట్ సింగంపల్లి మధుసూదనరావు (అలియాస్) నాయుడు (52) రైలు ప్రమాదంలో దుర్మరణం పాలవ్వడంతో కుటుంబసభ్యులు, స్థానికులు విషాదంలో మునిగిపోయారు. 25 ఏళ్లుగా గూడ్స్ రైలులో పనిచేస్తున్న ఈయన ఏడాది క్రితం పాసింజర్ రైల్ లోకో పైలట్‌గా పదోన్నతి పొందారు. ప్రస్తుతం మర్రిపాలెం రైల్వే స్టేషన్లో విధులు నిర్వహిస్తున్నారు. ఈయనకు భార్య లత, ఇద్దరు కుమార్తెలున్నారు. పెద్ద కుమార్తె రత్నహారికకు ఇటీవల సాఫ్ట్‌వేర్ ఉద్యోగం వచ్చింది. చిన్న కుమార్తె లలిత బీటెక్ చదువుతోంది. మధుసూదనరావు స్వగ్రామంలో కష్టాల్లో ఉన్నవారిని ఆదుకునేవారని, గ్రామంలో నిర్మిస్తున్న దుర్గమ్మ ఆలయానికి ఇటీవల రూ.3 లక్షలు విరాళం ఇచ్చారని గ్రామస్థులు గుర్తు చేసుకున్నారు. ఆయన అంత్యక్రియలకు స్నేహితులు, గ్రామస్థులు భారీగా తరలివచ్చారు.

రైలు ప్రమాదంలో గార్డు ఎం.శ్రీనివాసరావు (53) మృతిచెందారు. విశాఖపట్నం-పలాస(08532) పాసింజర్ రైలులో గార్డుగా విధులు నిర్వహిస్తుండగా వెనుక నుంచి



వచ్చిన విశాఖపట్నం - రాయగడ పాసింజర్ రైలు (08504) ఢీ కొనడంతో శ్రీనివాసరావు సంఘటన స్థలంలోనే మృతిచెందారు. ఆయన స్వగ్రామం పార్వతీపురం మన్యం జిల్లా పార్వతీపురం మండలం లక్ష్మీనారాయణపురం. 30 ఏళ్లుగా రైల్వేగార్డుగా పనిచేస్తున్నారు. కొంతకాలంగా ఆరిలోవ దుర్గాబజార్ దగ్గర రమ్య రెసిడెన్సీలో నివాసం ఉంటున్నారు. ఇద్దరు పిల్లల్లో కుమార్తె హర్షప్రియ (22) టీసీఎస్‌లో ఉద్యోగం చేస్తుండగా.. కుమారుడు చంద్రదీప్ (20) బీటెక్ చదువుతున్నారు. శ్రీనివాసరావు మృతదేహాన్ని చూసి కుటుంబ సభ్యులు విషాదంలో మునిగిపోయారు.

రైలు ప్రమాదం నేపథ్యంలో పలు రైళ్లు రద్దు కావడంతో విశాఖ రైల్వేస్టేషన్‌లో ప్రయాణికులు అవస్థలు పడ్డారు. సాధారణ ప్రయాణికులు ప్రత్యామ్నాయ మార్గాల్లో గమ్యస్థానాలకు వెళ్లిపోయారు. రిజర్వేషన్ చేయించుకున్న పలువురు ఆదివారం రాత్రి నుంచి స్టేషన్‌లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సోమవారం మధ్యాహ్నం పలు రైళ్ల రాకపోకలు పునరుద్ధరించడంతో సాధారణ టికెట్ కౌంటర్ల వద్ద ప్రయాణికుల రద్దీ నెలకొంది.

# కేంద్ర, రాష్ట్ర సంపదలు కార్పొరేట్లకే తాకట్టు: సీపీఎం రాష్ట్రకార్యదర్శి

సీతానగరం:కేంద్ర, రాష్ట్ర సంపదలు అధానీ, అంబానీ వంటి కార్పొరేట్లకే తాకట్టు పెట్టడంవల్ల పేద, బడుగు, బలహీన వర్గాలకు చెందిన వారితో పాటు ఎస్సీ ఎస్టీలు ఎలా అభివృద్ధి చెందుతారని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.సుబ్బారావమ్మ , వి. వెంకటేశ్వరులు, కె.సురేంద్ర, కేంద్ర కమిటీ సభ్యులు ఎస్.పుణ్యవతి, రాష్ట్ర కమిటి సభ్యులు ఏ. అశోక్ లు ప్రశ్నించారు. మంగళవారం అసమానతలు లేని అభివృద్ధి కోసం సీపీఎం ప్రజారక్షణ భేరి రాష్ట్ర బస్సుయాత్ర పార్వతీపురం మన్యం జిల్లాలోని సీతానగరం మండలానికి చేరుకోగా వారికి స్థానిక నాయకులు స్వాగతం పలికారు.మండలంలోని చినభోగిలి గ్రామంలోజరిగిన బహిరంగసభలో వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల తీరుపై మండిపడ్డారు. మోడీ, అమిత్ షా విధానాలతో అంతా ప్రైవేట్ పరం అవ్వడంతో ఉన్నపరిశ్రమలుపోయి, కొత్త పరిశ్రమలులేక నిరుద్యోగం, పేదరికం పెరుగుతుందన్నారు. ఉమ్మడి జిల్లాలో పరిశ్రమలను మూసివేసి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయడాన్ని ప్రజలు గమనించాలన్నారు. ఉమ్మడి జిల్లాలో చక్కెర కర్మాగారాలు మూతపడటంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. మండలంలోని వంతెనలు పనులు పూర్తి కాలేదని,సీతానగరం, పెదంకలం, వెంగల రాయసాగర్ వంటి సాగునీరు ప్రాజెక్టులు నిధులులేక రైతులకు సాగునీరు అందడం లేదన్నారు. రైతుల పంటలు నిల్వలకోసం గిడ్డంగులు లేవన్నారు. ఈ ఏడాది వర్షాభావ పరిస్థితుల్ల వల్ల కరువు కాటకాలు వచ్చే అవకాశం ఉందని, ప్రభుత్వాలు దీనిపై ఆలోచన చేసి రైతులని ఆదుకునే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.కొత్త జిల్లాలో కనీస మౌలిక సదుపాయాలు అందుబాటులో లేవని, ఉన్నత చదువులు కోసం ఒక విద్యాసంస్థ లేదన్నారు. జిల్లాలో సాగునీతి ప్రాజెక్టులుకోసం గత తొమ్మిదేళ్లలో ఒక్కపైసా కేటాయింపు జరగలేదన్నారు. దీంతో జంఝావతి, తోటపల్లి ప్రాజెక్టుల వల్ల అనుకున్న స్థాయిలో సాగునీరు అందించే సామర్థ్యం లేదన్నారు. అన్నిరంగాల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను వివరించి రైతులు, ప్రజలు గమనించి రానున్న ఎన్నికలలో తగుబుద్ధి చెప్పాలని కోరారు. ఈనెల15న విజయవాడలో జరగబోవు బహిరంగ సభకు పెద్దఎత్తున జనాలు తరలి వచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కమిటి సభ్యులు ఎం.సూర్యనారాయణ, డి.సుబ్బారావు, హైమవతితో పాటు మన్యం జిల్లాకు చెందిన వివిధ సంఘాల నాయకులు రెడ్డి వేణు, ఇందిరా, గంట జ్యోతి,రెడ్డి లక్షుమునాయుడు, ఈశ్వరరావు, రమణమూర్తి, నారాయణ స్వామి,గవరవెంకట రమణ, బిఅప్పారావు,కృష్ణ, చిట్టి సూర్యనారాయణ, శాంతకుమారి, వి.రామలక్ష్మి, రెడ్డిలక్ష్మి, గౌరు తదితరులు పాల్గొన్నారు.

## డైట్ కళాశాలలో ఎస్ ఐ ఈ ఈ ఈ ఎక్స్ట్రీమ్ 17.0 గ్లోబల్ ఛాలెంజ్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** డైట్ కళాశాలలో ప్రతిసంవత్సరం ప్రతిష్టాత్మకంగా జరిగే ఇస్ ఐ ఈ ఈ ఈ ఎక్స్ట్రీమ్17.0 - 24 గంటలు ప్రోగామింగ్ గ్లోబల్ ఛాలెంజ్ ఐఈ ఈ ఈ స్టూడెంట్ సభ్యుల బృందాలు కళాశాల ఆవరణలో ప్రారంభించారు. ఇందలో స్టూడెంట్ సభ్యుల బృందాలు, ప్రోగామింగ్ సమస్యల సమితిని 24 గంటల వ్యవధిలో పరిష్కరించడానికి ఒకదానితో ఒకటి ప్రపంచవ్యాప్తంగా పోటిపడతాయి. ఈ ఛాలెంజ్లో డైట్ ఐ ఈ ఈ ఈస్టూడెంట్ బ్రాంచ్ తరుపున 27 బృందాలు పోటీలో పాల్గొన్నాయి. ఈ కార్యక్రమం శనివారం ఉదయం 5:30 ని? నుండి ప్రారంభం అయ్యి ఆదివారం ఉదయం 5:30 లకు ముగిసింది. ప్రోగామింగ్ సమస్యల పరిష్కార విధానం ప్రకారం పాల్గొనే బృందాలకు పాయింట్లు ఇవ్వబడతాయి. ఈ పోటికి న్యాయనిర్మతలంగా హయ్యిర్ (గ్రేడ్ ఐ ఈ ఈ ఈ సభ్యులు వ్యవహరిస్తారు. పాటిలో పాల్గొనటానికి ఐ ఈ ఈ ఈ విద్యార్థి సభ్యత్వం నమోదు చేసుకోవాలి.

ఈ కార్యక్రమంలో డైట్ స్టూడెంట్ బ్రాంచ్ కౌన్సిలర్ డా. పి. పూర్ణప్రియ, అకడమిక్ కోర్డినేటర్ కృష్ణనాగ్,డీన్ డాక్టర్.పార్వతి,కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్ వైకుంతరావు మరియు వివిధవిభాగాధిపతులు . కళాశాల ఛైర్మన్ దాడి రత్నాకర్ మాట్లాడుతూ ప్రతిసంవత్సరం తమ కళాశాల - విద్యార్థులు ఈ పోటీలో పాల్గొని ప్రపంచవ్యాప్తంగా ర్యాంక్లు కైవసం చేసుకుంటారని తెలుపుతూ ఈ సంవత్సరం పోటిలో పాల్గొనే విద్యార్థి బృందాలకు అభినందనలను తెలిపారు.

## నవంబర్ రెండవ తేదీన ప్రజా రక్షణ బేరి బస్సు యాత్ర విజయవంతం చేయాలని అరకు వెళ్లి మండల బైక్ యాత్ర



**అరకులోయ, (విశాఖ సమాచారమ్):** ప్రజా రక్షణ భేరి సిపిఎం పార్టీ చేపట్టిన బస్సు యాత్ర అరకు వెళ్లి మండల కేంద్రంలో నవంబర్ 2 గురువారం చేరుకుంటుంది.

అరకు వెళ్లి మండలంలో కాపీ రైతులు గిట్టుబాటు రేటు చెల్లించాలని మిరియాలు 1000 రూపాయలు, కాపీ 500 రూపాయలు, పళ్ళు100 రూపాయలు ఐ టి డి ద్వారా ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేయడం జరుగుతుంది. విద్య, వైద్యం పేదలకు ఉచితంగా అందించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేయడం జరుగుతుంది. పండించిన పంటలకు గిట్టు పెట్టు ధర ఏజెన్సీలో కోల్డ్ స్టోరేజ్ వంటి సమస్యలు పరిష్కారం చేయాలని సిపిఎం ప్రజారక్షణ బేరి బైక్ యాత్ర డిమాండ్ చేస్తుంది. అరకు వెళ్లి మండలానికి కరువు మండలం గా ప్రకటన చేసి రైతులకు ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. అటవీహక్కుల చట్టం ప్రకారం ప్రతి ఒక్కరికి ఫోడు పట్టాలు మంజూరు చేయాలి. జీవో నెంబర్ 3 చట్టబద్ధత కల్పించాలి. ఏజెన్సీలో చెక్ డ్యాములు మరమత్తులు చేయాలి .సమగ్ర అభివృద్ధి కోసం అన్ని గ్రామాల్లో రోడ్డు సౌకర్యం కల్పించాలి. మంచినీరు అన్ని గ్రామాల్లో అందించాలి. యువతకు మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలి. కాపీ రైతులకు కాపీ పట్టలు మంజూరు చేయాలి. సిపిఎం పార్టీ మండల నాయకులు సి హెచ్ గురుమూర్తి జె.భగత్ రామ్, నాని బాబు,మగ్గన్నా,రామన్న,కె.మొద్దు, కుమారి, బాలక్రిష్ణ,దొన్ను, తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం ద్వారా మరొకరి ప్రాణాన్ని కాపాడవచ్చు దాడి రత్నాకర్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** యువకులంతా రక్తదానం చేసేందుకు ముందుకు వస్తే మరొకరి ప్రాణాన్ని కాపాడినవారవుతారని అనకాపల్లి వైకాపా పార్లమెంటరీ పరిశీలకులు దాడి రత్నాకర్ అన్నారు. స్థానిక ఎ.ఎం.ఎ.ఎల్. కాలేజీ సెంటర్లో ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ వద్ద అమ్మ బ్లడ్ సెంటర్ వారి సౌజన్యంతో మొల్లి పరమేష్ మిత్ర మండలి ఆధ్వర్యంలో ఉచిత రక్తదాన వైద్య శిబిరం మంగళవారం జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా రత్నాకర్ విచ్చేసి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతిరోజూ ఎంతోమంది రోడ్డు ప్రమాదాలలో గాయపడుతున్నా రని, పలు ఆసుపత్రులలో ఆపరేషన్లు అయినవారికి రక్తం ఎంతగానో అవసరం అవుతుందన్నారు. రక్తదానం చేస్తే అటువంటి వారికి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఇక్కడ మొల్లి పరమేష్ జ్ఞాపకార్థం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటుచేసిన మొల్లి పరమేష్ మిత్రమండలి యూత్ సభ్యులను ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమం లో కరణం కోటి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కరణం రామచంద్ర, కోరుమిల్లి కర్రీ, నందవరపు కుమార్, మళ్లీ రమణ బాబు, దొడ్డి రమణ, ఇంటి త్రినాథ్,వేగి పవన్ కుమార్, కోటిపల్లి శ్రీను,ఉరుకూటి చైతన్య, అమ్మ బ్లడ్ బ్యాంక్ కిరణ్, అయితే గున్న, వంటే నూకరాజు, ధరణి కృష్ణ, అధి సంఖ్యల యువత తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ వల్లభాయ్ పటేల్ 148వ జయంతి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** భారత మాజీ హెూంమంత్రి ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 148వ జయంతి సందర్భంగా విశాఖ నగర పోలీసు కమిషనర్ డా. ఏ.రవి శంకర్, ఐ.పీ.ఎస్., ఆధ్వర్యంలో నగర పోలీసులు మంగళవారం జాతీయ ఐక్యతా దినోత్సవంను ఘనంగా నిర్వహించారు.

విశాఖ నగరంలోని పార్క్ హెూటల్ నుండి పోలీసు మెస్ వరకూ నిర్వహించిన ఐక్యత ర్యాలీ (రన్ ఫర్ యూనిటీ) నందు నగర సీపీ గారు, నగర పోలీసు అధికారులు మరియు సిబ్బంది తో పాల్గొని, అందరిలో ఐక్యత స్ఫూర్తి నింపారు.


ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ డా.ఏ.రవి శంకర్, ఐ.పీ.ఎస్., పోలీస్ మెస్ వద్ద మాట్లాడుతూ ఉక్కు మనిషిగా, స్వాతంత్ర్య యోధుడిగానే కాకుండా స్వాతంత్ర్యానంతరం. తెలంగా ణ లాంటి ంస్థానాలు భారతదేశములో విలీనం కావడానికి కృషి చేసి ఉక్కు మనిషి గా సర్దార్ వల్లభాయ్ పటేల్ గారు పేరు పొందారన్నారు. నేటి యువత సర్దార్ వల్లభాయ్ పటేల్ యొక్క జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని అహింసా సిద్ధాంతాలతో ముందుకు నడవాలని, దేశ సమగ్రతకు, ఐక్యతకు , రాష్ట్ర అభివృద్ధికి కృషి చేయాలని నగర కమిషనర్ పిలుపునిచ్చారు.

అనంతరం డి.సి.పి-01(ఎల్&ఓ) కే.శ్రీనివాసరావు, ఐ.పీ.ఎస్., నగర పోలీసు అధికారులు, సిబ్బందితో దేశ ఐక్యతకు, అంతర్గత భద్రతకు కట్టుబడి ఉంటామని ప్రమాణం చేయించారు.

తదనంతరం సర్క్యూట్ హౌస్ దగ్గరలో గల పటేల్ జంక్షన్ వద్ద ఉన్న సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహానికి సీపీ గారు పూలమాల వేసి నివాళు లర్పించారు , నగర ఉన్నతాధికారులు, పలు పాఠశాలల విద్యార్థులు సీపీ గారి సమక్షంలో పుష్పాలు సమర్పించి,సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహానికి ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ కార్యక్రమంలో డి.సి.పి-01(ఎల్&ఓ) కే.శ్రీనివాసరావు, ఐ.పీ.ఎస్., డి.సీ.పి-02(ఎల్&ఓ) కే.ఆనంద రెడ్డి, డి.సి.పి(క్రైమ్స్) జి. నాగన్న, ఎ.డి.సి.పి లు, ఎ.సి.పి లు, ఆర్మ్డ్ రిజర్వ్ ఎ.డి.సి.పి, ఎ.సి.పి లు, ఆర్.ఐ లూ, పి.ఆర్.ఓ , తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు నాయుడుకి బెయిల్ మంజూరు పట్ల కర్ణాటక టీడీపీ కో ఆర్డినేటర్ రావి మోహన్ చౌదరి హర్షం



టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు తో రావి మోహన్ చౌదరి (ఫైల్ ఫోటో)

**బెంగుళూరు, (ఆర్ఎన్ఐ):** తెలుగు దేశంపార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు కి నాలుగు వారాలపాటు మధ్యంతర బెయిల్ మంజూరు చేస్తూ నేడు హైకోర్టు ఆదేశాలు జారీ చేయటం పట్ల కర్ణాటక తెలుగుదేశం పార్టీ కో ఆర్డినేటర్ రావి మోహన్ చౌదరి ఈ రోజు ఇక్కడ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర అభివృద్ధికోసం అనుక్షణం తపించిన చంద్రబాబు నాయుడు ని ఏవిధమైన నేరాలు రుజువు చెయ్యకుండా అక్రమంగా కక్ష్య సాధింపుతో అరెస్ట్ చెయ్యటం తీరని అన్యాయమని, ఈ విషయాన్ని పరిశీలించిన గౌరవ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు బెయిల్ మంజూరి చెయ్యటం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఇది దీపావళికి ముందే రావటంతో దీపావళి ముందే వచ్చినట్లు గా ప్రపంచంలోని తెలుగుప్రజలు సంబరాలు చేసుకుంటున్నారని, చీకటి పై విజయంగా అయన అభివర్ణిం చారు.తమ నాయకుడు అరెస్ట్ అయిన నాటినుండి వివిధ రూపాల్లో నిరసనలు తెలిపిన కర్ణాటక లోని సాఫ్ట్ వేర్ ఉద్యోగులు, బెంగుళూరు తెలుగుదేశం ఫోరమ్ (బి టి ఎఫ్ ) సభ్యులు, ఎన్ టి ఆర్, నందమూరి బాలకృష్ణ అభి మానులు, కన్నడ ప్రజలు, కర్ణాటక లోని బెంగళూరుతో పాటు వివిధప్రాంతాల్లోని టీడీపీ అభిమానులకి , అలాగే అనేక దేశాల్లో అరెస్ట్ కి మద్దతుగా నిలిచిన తెలుగు ప్రజలకు కూడా ఈ ప్రకటనలో రావి మోహన్ చౌదరి కృత్ఞతలు తెలిపారు. చేవ, పస లేని కేసులు అక్రమంగా పెట్టి కొత్త ఒరవడికి తెర తీయటం రాజకీయాల్లో మంచి పరిణామం కాదని, ఇలాంటి అనారోగ్య విధానం తో ఎవరిమీదైనా ఎప్పుడైనా కేసులు బనాయించవచ్చన్నారు. అయితే ఇలాంటి అనైతిక చర్యలతో ఏ ప్రభుత్వం వున్నా అభవృద్ధి పధకాలు చేపట్టెందుకు ఇలాంటి అనైతిక కేసులతో భవిష్యత్ లో ముందుకు రాకపోతే అభవృద్ధి కుంటుపడుతుందని మోహన్ చౌదరి ఆవేదన వ్యక్తం చేశారు.

చంద్రబాబు నాయుడుగారు త్వరగా కోలుకోవాలని మోహన్ చౌదరి ఆకాంక్షించారు.

# ప్రజారక్షణ బేరి యాత్రను జయప్రదం చేయండి



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లా పరవాడ మండలం తాడి గ్రామంలో సిపిఎం పార్టీ గౌరవ అధ్యక్షులు పి మాణిక్యం మహిళలతో మంగళవారం సమావేశం ఏర్పాటు చేశారు.

ప్రజలు సమస్యల మీద పరిష్కరించడానికి మెరుగైన సమాజం కోసం ప్రజలు రక్షణ కోసం ప్రజా రక్షణ బేరి యాత్రను జయప్రదం చేయాలని తాడి గ్రామంలో ప్రజలు ఎదుర్కొన్న సమస్యలు కాలుష్యంతో అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ప్రజలను కలిసి, తాడి గ్రామం తరలించాలని అన్నారు. నవంబర్ 15వ తేదీన విజయవాడలో జరగబోతున్న బహిరంగ సభ జయప్రదం చేయాలని ఆ గ్రామ ప్రజలతో పిలుపునివ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎస్ వెంకటలక్ష్మి, జి లక్ష్మి ,పి సత్యవతి ,కే వరాహ సంగీత ,కే అనురాధ, జీ వరలక్ష్మి, ఎం వరహాలమ్మ, ఎం సూర్యకళ ,కె ఈశ్వరమ్మ, కె త్రివేణి ,జి అమ్మాజీ తదితరులు పాల్గొన్నారు.

## ముఖేశ్ అంబానీకి మూడోసారి బెదిరింపులు ఈసారి రూ.400 కోట్లకు డిమాండ్




ప్రముఖ వ్యాపారవేత్త, రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముఖేశ్ అంబానీ మూడోసారి బెదిరింపు లేఖ అందుకున్నారు. తాము అడిగిన సొమ్ము ఇవ్వకుంటే చంపేస్తామంటూ దుండగులు ఆ లేఖలో పేర్కొన్నారు. ఇప్పటికే రెండుసార్లు బెదిరింపు మెయిల్స్ పంపినా పట్టించుకోలేదని హెచ్చరించారు. ఈసారి రూ.400 కోట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేదంటే చంపేస్తామని, దేశంలోనే అత్యంత ప్రతిభావంతులైన షూటర్లు తమ దగ్గర ఉన్నారని చెప్పారు. సెక్యూరిటీ ఎంత పెంచుకున్నా లాభంలేదని, పని పూర్తి చేయడానికి ఒకే ఒక్క స్నిపర్ సరిపోతాడని దుండగులు ఈమెయిల్ లో పేర్కొన్నారు.

గత వారం ముఖేశ్ అంబానీకి మొదటిసారి బెదిరింపు ఈమెయిల్ అందింది. ఇందులో దుండగులు రూ.20 కోట్లు డిమాండ్ చేశారు. తాము అడిగిన సొమ్ము ఇవ్వకుంటే అంబానీని చంపేస్తామని హెచ్చరించారు. దీంతో అప్రమత్తమైన ముఖేశ్ అంబానీ పర్సనల్ సెక్యూరిటీ సిబ్బంది పోలీసులకు ఫిర్యాదు చేశారు. ముఖేశ్ కు, ఆయన ఇంటి వద్ద సెక్యూరిటీ పెంచారు. ఆ తర్వాత దుండగుల నుంచి మరోమారు బెదిరింపు లేఖ అందింది. అందులో రూ.200 కోట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రెండు మెయిల్స్ పంపినా డబ్బు ఇవ్వలేదంటూ ఈసారి రూ.400 కోట్లు డిమాండ్ చేస్తూ దుండగులు తాజాగా మూడో ఈమెయిల్ పంపారు.

## పోలీస్ అధికారులు, విద్యార్థులు తో రాష్ట్రీయ ఏక్తా దివస్ ప్రతిజ్ఞ చేయించిన జిల్లా ఎస్పీ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని మంగళవారం ఉదయం జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో రాష్ట్రీయ ఏక్తా దివాస్ లో భాగంగా రన్ ఫర్ యూనిటీ (ఐక్యత కొరకు పరిగెడదాం) కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ భారతదేశపు ఉక్కు మనిషి గా పిలువబడే సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని, దేశ ఐక్యతను పెంపొందించడం , భారతదేశ చరిత్రకు సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషి గురించి అవగాహన కల్పించడం ఈ వేడుక యొక్క ప్రధాన లక్ష్యం అన్నారు.

అనేక రాచరిక రాష్ట్రాలను భారత యూనియన్లో చేరేలా చేయడంలో ముఖ్యమైన పాత్ర పోషించిన భారతదేశ మొదటి హెూం మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం అక్టోబర్ 31న జాతీయ ఐక్యత దినోత్సవం లేదా రాష్ట్రీయ ఏక్తా దివస్ను జరుపుకుంటామన్నారు.రాష్ట్రీయ ఏక్తా దివస్ పరుగు అనకాపల్లి జిల్లా పోలీసులు, వివిధ కళాశాల విద్యార్థులు ప్రజలు రింగ్ రోడ్ జంక్షన్ లో జిల్లా ఎస్పీ మురళీకృష్ణఐక్యత పరుగును జెండా ఊపి ప్రారంభించారు. అనకాపల్లి రింగ్ రోడ్డు జంక్షన్ నుండి నాలుగు రోడ్ల జంక్షన్ వరకు అనకాపల్లి జిల్లా పోలీసులు, వివిధ కళాశాల విద్యార్థులతో పరుగు తీసి, నాలుగు రోడ్ల జంక్షన్లో మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (పరిపాలన) బి.విజయభాస్కర్, అదనపు ఎస్పీ (క్రైమ్స్ పి.సత్యనారాయణ రావు, అనకాపల్లి సబ్ డివిజన్ డిఎస్పీ వి.సుబ్బరాజు, దిశా డిఎస్పీ మళ్ల మహేశ్వరరావు, ఏ.ఆర్ డిఎస్పీ శ్రీ పి.నాగేశ్వరరావు, అనకాపల్లి రూరల్ సర్కిల్ సిఐ రవికుమార్, అనకాపల్లి టౌన్ ఎస్సై సింహాచలం, ఏ.ఆర్ ఎస్సై ఆదినారాయణ ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది, వివిధ కళాశాలల విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మానవ శరీరంలోని వ్యర్థాలను బహిష్కరించు అవయవాల గురించి వివరణ

మానవ శరీరం ఒక సజీవమైన యంత్రం శరీరము నందు ఎలాంటి అన్యపదార్థము చేరినను దానిని బయటకి బహిష్కరింప చేయుటకు శరీరము పనిచేస్తుంది . ఉదాహరణకు కాలుకు ముల్లుగాని , కొయ్యగాని గుచ్చుకొని విరిగిన దానిని శరీరము నుంచి బయటకి పంపుటకు చీముపట్టి ఆ తరువాత సులభముగా బయటకి వచ్చును. ఇదే విధముగా శరీరంలోని అంతరావయవములలో ఏదేని మలపదార్ధము ( అన్య పదార్థము లేదా రోగ పదార్థము ) చేరినచో అది బయటకి పంపుటకు శరీరంలోని నాలుగు బహిష్కరణ అవయవాలు పనిచేయును . ఇప్పుడు వాటి గురించి మీకు వివరిస్తాను . అవి

ప్రేవులు, మూత్రపిండములు, ఉపిరితిత్తులు, చర్మము.

**ప్రేవులు** - మల పదార్థము మొదట ప్రేవులలో నిలువచేరి వివిధ వ్యాధులను కలుగచేస్తుంది . అందువలనే " సర్వరోగా మలాశయః " అన్నారు. ఈ మల పదార్థం మలబద్ధక సమస్య వలన బయటకి వెళ్లక ప్రేవులలో నిలువ ఉండి అచ్చట కొంతకాలానికి మురిగిపోయి విషవాయువులు తయారైయ్యి రక్తములో కలిసి ప్రవహించి ఇతర అంతర అవయవములకు అవరోధము కలిగించి రోగములను కలుగచేయును .

మలబద్ధకం వలన మొదట అజీర్ణము చేయును . అజీర్ణము వలన విరేచనములు ఆ తరువాత బంక విరేచనాలు , రక్తవిరేచనాలు , అమీబియాసిస్ , అసిడిటీ , అల్సర్ ఇలా ఒకదాని తరువాత ఒకటి వచ్చును. ఇవన్నియు జీర్ణకోశ సంబంధ వ్యాదులు. ఈ వ్యాధులన్నింటికి మలబద్ధకమే కారణం . ఈ సమస్య ప్రారంభములోనే జాగ్రత్తవహించని యెడల దీర్ఘకాలిక వ్యాధిగా మారి తరువాత తీవ్ర సమస్యలు తెచ్చును .

**మూత్రపిండములు** - ప్రేవులు పూర్తిగా పనిచేయని స్థితిలో శరీరంలోని మాలిన్యములు బయటకి పంపుటకు మూత్రపిండములు బాగుగా పనిచేయవలసి ఉంటుంది. అందుకే మలబద్దకం సమస్య ఉన్నవారికి మూత్రం అధికంగా వచ్చును. కొంతకాలమునకు మూత్రపిండములు కూడా అలసిపోయి చెడిపోవును . కావున మూత్రపిండములలో రాళ్లు , మూత్రనాళములో రాళ్లు , మూత్రకోశములో రాళ్లు మొదలగు వ్యాధులు సంభవించును . దీనివల్ల రక్తములో మూత్రము కలియుట , రక్తపోటు మొదలగు సమస్యలు కలుగును.

**ఊపిరితిత్తులు** - మూత్రపిండ వ్యాధులకు మందులు వాడిన శరీరంలోని మురికిని బయటకి పంపుటకు ఉపిరితిత్తులు ప్రయత్నించును. దగ్గు , జలుబు , అలర్జీ , దమ్ము ద్వారా శరీరంలోని తెమడను బయటకి పంపుటకు ప్రయత్నించును. ఈ సమస్యను కూడా అణుచుటకు మందులు వాడుచున్న శరీరం నందలి మలిన పదార్థము చర్మము క్రిందికి వెళ్లి చర్మవ్యాధులను కలగచేయును .

**చర్మము** - రక్తములో ఉన్న మాలిన్యాలను చర్మము ద్వారా బహిష్కరించుటకు ప్రయత్నించునప్పుడు గజ్జి , తామర , పుండ్లు , గడ్డల రూపములో కనిపించును. దీనిని మనం మందులతో అణిచివేయుచుండిన చర్మవ్యాధి , కుష్టు మొదలగు వ్యాధులు వచ్చును .

పైన వివరించిన నాలుగు బహిష్కరణ అవయవాలు చక్కగా పనిచేసినంత కాలం ఏ రోగము దరిచేరదు . ఇందులో ఏ ఒక్కటి తన విధిని సరిగ్గా నిర్వర్తించలేకపోయినా శరీరము అంతా రోగగ్రస్తం అవుతుంది. అంతేకాని శరీరంలో వివిధ అవయవములకు సంబంధం లేదు అనుకోకూడదు.

ఈవిధముగా శరీరంలోని నాలుగు బహిష్కరణ అవయవాలు మందుల వలన దోషపూరితమై ఒకదాని పని ఇంకొకటి చేసి రోగగ్రస్తము అగును. కావున సమస్య మొదలగు క్రమము నందే సరైన జాగ్రత్తలు పాటించి ఎప్పటికప్పుడు శరీరంలోని మాలిన్యాలను బయటకి పంపవలెను.

ఈ మధ్యకాలంలో చాలా మంది ఉదయాన్నే లేవగానే మలవిసర్జనకు వెళుతున్నాము .మలబద్ధక సమస్య లేదనుకుంటున్నారు. నిజానికి రోజుకు రెండుసార్లు మలవిసర్జన చేయుట అత్యుత్తమ పద్ధతి. అదేవిధముగా ఋతువు మారినప్పుడల్లా విరేచనౌషధములు తీసుకుని ఉదరమును మరియు ప్రేవులను శుభ్రపర్చుకోవలెను. ఉదయాన్నే మలవిసర్జన చేసినప్పుడు బయటకి వెళ్లునది కేవలం 60 % మాత్రమే . మిగిలిన 40 % ప్రేవులకు పట్టి ఉండును. అది అలా మురిగిపాయి విషవాయువులు వెలువడి రక్తములో కలిసి శరీరంలోని మిగతా అవయవాలకు చేరుకుని ఆయా అవయవ సంబంధ రోగాలను కలుగ చేయును . కావున ఋతువు మారినప్పుడల్లా విరేచనౌషధాలను తీసుకుని ఉదరము మరియు ప్రేవులను శుభ్రపర్చుకోవలసిందిగా ముఖ్య సూచన.

# ఆంధ్రప్రదేశ్‌లో కమల వికాసం ఎప్పుడో ........!? అవసరం (రాజకీయ పార్టీల చరిత్ర)



మూకల సూర్యప్రకాష్

(నిన్నటి తరువాయి)

కేంద్రంలోని బి.జె.పి. ప్రభుత్వం రాష్ట్రానికి ఏమీ చేయడం లేదా?

ఆంధ్రప్రదేశ్‌లో వున్న అధికార, ప్రతిపక్ష పార్టీలు ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రంలోని బి.జె.పి. ప్రభుత్వం ఏమీ చేయలేదనే దుష్ప్రచారం మీడియాని అడ్డం పెట్టుకొని చాలా ఎక్కువగా ప్రజలకు తప్పుడు ప్రచారం చేస్తున్నాయి.

దీని కారణంగా ఆంధ్రప్రదేశ్ ప్రజలు కేంద్రంలోని బి.జె.పి. ప్రభుత్వం రాష్ట్రానికి ఏమీ చేయలేదనే భావనలో వున్నారు. ఈ ఆలోచన పూర్తిగా తప్పు. దేశం మొత్తం సమ్మిళిత ఆర్థికాభివృద్ధి, మౌళిక సదుపాయాల కల్పన, దేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా చేయడానికి ప్రయత్నిస్తూ ఉంటే ఒక్క ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేకంగా చేయవలసింది ఏముంది.

అదేవిధంగా రాష్ట్ర విభజన సమయంలో నాటి కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరించే విధానాలకు అనుగుణంగా రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఆనాటి బి.జె.పి. నాయకులు కోరుకున్నారు. కానీ విభజన పూర్తయ్యి, రాష్ట్రం ఏర్పడే సమయానికి కేంద్రంలో బి.జె.పి. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి, కొన్ని విధానపరమైన నిర్ణయాల్లో మార్పులు చేసి, స్పెషల్ స్టేటస్ వంటి వాటిని పూర్తిగా ఎత్తివేసి వాటి స్థానంలో దేశం మొత్తానికి అటువంటి సదుపాయాల కల్పనకు వివిధ పథకాలను అమలుచేస్తోంది. వాటిని ఉపయోగించుకోవలసిన అవసరం రాష్ట్ర ప్రజలకు, ప్రభుత్వాలకు వుంది.

అయినా రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఒక రాజకీయ అస్త్రం తప్పిస్తే దానివల్ల సామాన్యుడికి వచ్చే లాభం ఏమీలేదు. ప్రత్యేక హోదా ఇస్తే నాయకులు, పారిశ్రామిక వేత్తలు, వ్యాపారులకు లాభం. వారు బాగుపడడానికి ఉద్దేశించింది మాత్రమే. అయినా ప్రత్యేక హోదా వెనుకబడిన, ప్రత్యేక వాతావరణ పరిస్థితులు, సౌకర్యాల కల్పన కష్టమైన పర్వత ప్రాంతాలు, విదేశీసరిహద్దు రాష్ట్రాలకు ఉద్ధేశించినది. ఆ పరిస్థితులు ఏవీ మన రాష్ట్రానికి లేవు.

అన్నింటినీ మించి, రాష్ట్రం విడిపోయిన తరువాత మన రాష్ట్రాన్ని పాలించిన తెలుగుదేశం ప్రభుత్వం, ప్రస్తుతం పరిపాలిస్తున్న వై.ఎస్.ఆర్.సి.పి. ప్రభుత్వం ఒక ప్రక్క అన్నింటిలో మన రాష్ట్రం దేశంలోనే అగ్రస్థానంలో వుందని ప్రకటిస్తూ, మరో ప్రక్క రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇమ్మని అడగడం హాస్యాస్పదం. ఎందుకంటే ఎన్నో వెనుకబడిన రాష్ట్రాలు ఉన్నాయని వారే చెబుతూ, మన రాష్ట్రానికి ప్రత్యేక హోదా కోరడంలో అర్థం వుందా?

దేశం మొత్తాన్ని ఒకే విధంగా అభివృద్ధి చేయకుండా రాష్ట్రాల మధ్య అంతరాలు సృష్టించాలనుకునేవారు ఇటువంటి ప్రత్యేకతలు ఆశిస్తారు. భారతీయ జనతాపార్టీ ప్రభుత్వం అలా దేశంలో కొన్ని రాష్ట్రాల వెనుకుబాటుతనాన్ని, కొన్ని ప్రాంతాల అభివృద్ధిని కోరుకోవడం లేదు. అందుకే అన్ని విషయాలలో దేశం మొత్తం ఒకే విధానాన్ని అమలు చేయాలని ప్రయత్నిస్తోంది.

రాష్ట్ర విభజన అనంతరం కేంద్రంలోని బి.జె.పి. ప్రభుత్వం ప్రత్యేక హోదావల్ల రాష్టానికి ఎంతైతే ఆర్థిక ప్రయోజనం చేకూరుతుందో దానిని ప్రత్యేక ప్యాకేజీ క్రింద ఆ సొమ్మును ఆనాటి తెలుగుదేశం ప్రభుత్వానికి ఇవ్వడం జరిగింది.

మన రాష్ట్రంలోని అధికార, ప్రతిపక్ష, విపక్ష పార్టీలు రాష్ట్రంలో బి.జె.పి. ఎదుగుదలకు అడ్డుకట్ట వేయడానికి రాష్ట్రానికి బి.జె.పి. మోడీ ప్రభుత్వం ఏమీ చేయడం లేదని ప్రజల్ని ప్రక్కదారి పట్టిస్తున్నారు.

అదే విధంగా రాజధాని నిర్మాణం విషయంలో కూడా కేంద్రం ఇచ్చిన నిధులను ఇష్టమొచ్చినట్లు దుర్వినియోగం చేసి, కేంద్రం ఇవ్వలేదని గత తెలుగుదేశం ప్రభుత్వం విమర్శించింది. తాము చేసిన తప్పులను కప్పి పుచ్చుకుందుకు కేంద్రంలోని బి.జె.పి. ప్రభుత్వాన్ని విమర్శించి, రాజకీయ లబ్ధికి ప్రయత్నించింది.

రాష్ట్ర విభజనలో కొన్ని జాతీయ సంస్థలను ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించడం జరిగింది. అదే విదంగా పోలవరం ప్రాజక్టను జాతీయ ప్రాజక్టగా కేంద్రం నిర్ణయించి, దాని నిర్మాణ బాధ్యతలు చేపడతామంటే నాటి తెలుగుదేశం ప్రభుత్వం మాకు నిధులివ్వండి మేమే నిర్మించుకుంటాం అని కేంద్రాన్ని ఒప్పించి, నిర్మాణ బాధ్యతలు తీసుకుంది. నిధులైతే తీసుకుందిగాని నిర్మాణం మాత్రం పూర్తి చేయలేదు. కాలయాపన చేసి, నిర్మాణ వ్యయాన్ని విపరీతంగా పెంచి, పోలవరాన్ని ఎ.టి.ఎమ్.లా వాడుకుంది. తరువాత వచ్చిన వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం కూడా దానిని పూర్తి చేయలేదు.

అదే విధంగా రాష్ట్రంలో బి.జె.పి. పార్టీని ఎదగకుండా చేయడానికి ప్రజల్లో బి.జె.పి. పార్టీ పట్ల విషభీజాలు నాటడానికి రాష్ట్రంలోని పార్టీలు విశ్వ ప్రయత్నం చేస్తున్నాయి. అందుకు ప్రతీ అవకాశాన్ని వినియోగించుకుంటున్నాయి.

ప్రభుత్వాలు చేయవలసింది వ్యాపారం కాదు, ప్రభుత్వం దేశ పరిపాలన, పటిష్టమైన విధానాల రూపకల్పన, అమలు, దేశంలో వ్యవస్థల నియంత్రణ చేయాలి. లాభనష్టాలతో సంబంధం లేకుండా ప్రజలకు కల్పించవలసిన సౌకర్యాలను ప్రైవేటు సంస్థలు కల్పించవు కాబట్టి ప్రభుత్వాలు కల్పించాలి.

అంతేకాని లాభనష్టాలకు అవకాశమున్న పరిశ్రమలను ప్రభుత్వం నిర్వహించవలసిన అవసరం లేదు. లాభాలు వస్తే దేశానికి మంచిదే కానీ, నష్టం వచ్చినప్పుడు ప్రజాధనం వృధా అవుతుంది. అలా ప్రజాధనం వృధా చేయడం ప్రభుత్వాలు చేయకూడదు. నష్టాలలో వున్న ప్రభుత్వరంగ సంస్థలను ప్రభుత్వం నడపడం వలన కొంతమంది కార్మికులకు జీతాలివ్వడం కోసం కోట్లమంది ప్రజలు కట్టే పన్నులను వృధా చేయడం ఎంతవరకు సమంజసం?

అందుకే నష్టాలలో వున్న విశాఖ ఉక్కు కర్మాగారాన్ని కేంద్రంలోని బి.జె.పి. ప్రభుత్వం కేంద్ర వాటాను ఉపసంహరించి, సమర్ధవంతమైన యాజమాన్యం చేతిలో పెట్టడానికి ప్రయత్నం చేస్తూవుంటే, రాష్ట్రంలోని పార్టీలు ప్రజల్లో బి.జె.పి. పట్ల విద్వేషాలను రెచ్చగొడుతూ బి.జె.పి.ని అంటరాని పార్టీగా మార్చడానికి ప్రయత్నిస్తున్నాయి.

ఇటువంటి విధానపరమైన నిర్ణయాల విషయంలో ప్రభుత్వం చేసే పనివల్ల రాష్ట్రంలోవున్న 5 కోట్ల జనాభాలో కేవలం 15వేల మంది కార్మికులు ప్రైవేటు యాజమాన్యం క్రిందకు వెళతారు. **(మిగతా రేపటి సంచికలో)**

# 121 సంవత్సరాలు చరిత్ర కలిగిన హజరత్ గౌస్ పాక్ వారి ఉరుసు ఉత్సవాలు





**అనకాపల్లి/నక్కపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లా, నక్కపల్లి మండలం, పెదబోదగలం, గ్రామములో, 121 సంవత్సరాలు చరిత్ర కలిగిన హజరత్ గౌస్ పాక్ వారి ఉరుస్ ఉత్సవములు తేదీ 28-10-2023 నుండి 29-10-2023 వరకు మర్కానావారి వీధి, ఆద్వర్యంలో గ్రామపెద్దల మరియు గ్రామస్థులు సహకారంలో అతివైభవముగా గ్యార్మెషరీప్ ఉరూసు జరిగినది, దాదాపు 10000 మంది భక్తులు బాబా దర్శించుకోడానికి చుట్టు పక్క గ్రామాలు నుండి రావటం జరిగినది, హాజరైన భక్తులందరికీ 2 రోజులు కూడ గ్రామం లోని అన్నదానం ఏర్పాటు చేయబడింది, ఈ కార్యక్రమలు ముతవల్లి బషీర్, కమిటీ అధ్యక్షుడు నూర్ అహమద్, కార్యదర్శి కాలీషా, క్యాషియర్ బాబ్జీ, ఉమర్, రజాక్, కలిషా, ఇషాక్ మదీన వల్లి, బాబా మరియు మార్కాన్ వీధి సభ్యులు. ఈ పండుగకు ఎమ్మెల్యే గొల్ల బాబూరావు కుడా బాబా గారి ఆశీస్సులు కోసం రావటం జరిగినది. ఎమ్మెల్యేతో పాటు సర్పంచ్ మున్నీషా గారు మరియూ ఎంపీటీసీ గోవింద్ జల జీవన యంత్రం కోసం శంకుస్థాపన చేయటం జరిగినది.

# ఆరోగ్య ఆంధ్ర ప్రదేశ్ కావాలన్నదే జగనన్న అంతిమ లక్ష్యం అంటున్న మాజీ మంత్రి



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలతో మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు 5వ వార్డు మారికవలస లో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది.

కార్యక్రమం లో భాగంగా ఆశా వర్కర్లు ఏర్పాటు చేసిన వివిద రకాలైన స్టాల్స్ లను వైద్య శిబిరాలను అవంతి గారు పర్యవేక్షించడం జరిగింది.

అనంతరం వైద్య పరీక్షలు చేయించుకున్న వారిలో వారికి అవసరమైన వైద్య కిట్టులు ను అవంతి చేతులు మీదుగా అందివ్వడం జరిగింది.

అనంతరం శిభిరం లో పలు వైద్య సేవలు అందిస్తున్న వైద్యలును - వైద్య సిబ్బంది ని - ఆశా వర్కర్లు ను అవంతి చేతులు మీదుగా ఘనంగా సన్మానించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు - వైద్యులు - వైద్య సిబ్బంది -5వ వార్డు వైసిపి శ్రేణులు - సచివాలయం కన్వీనర్ లు గృహ సారథులు - ఆశా వర్కర్లు - కార్యకర్తలు - ప్రజలు పాల్గొన్నారు.

# భూముల రీ సర్వే డేటా ఆన్‌లైన్‌లో నమోదు వేగవంతం



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** భూముల రీసర్వే డేటాను వేగంగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి సబ్ కలెక్టర్లు, రెవెన్యూ అధికారులు, సర్వే అధికారులతో భూ సర్వే, మ్యుటేషన్లు, చెట్లు కటింగ్ అనుమతులు, అస్సైన్మెంట్ భూములకు డి.ఫారం పట్టాలు పంపిణీ , ఓటరు జాబితా తయారీ, కొత్త ఓటర్ల నమోదు, మృతి చెందిన ఓటర్ల తొలగింపు ప్రక్రియపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ హక్కు పత్రాల ఇ కెవైసీ నిర్విష్టమైన గడువులోగా పూర్తి చేయాలని స్పష్టం చేసారు. తాహశీల్దారులు, బి ఎల్ ఓలు, వి. ఆర్ . ఓలు మరొక సారి పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ నిర్వహించడానికి అవసరమైన అన్ని సౌకర్యాలు ఉన్నాయా ? లేదా ? గతంలో ఎన్నికలు నిర్వహించారా అనే అంశాలను పరిశీలించి నివేదిక సమర్పించాలని సూచించారు. నవంబరు 4, 5 డిసెంబరు 2, 3 తేదీలలో ప్రత్యేక ఓటరు నమోదు శిబిరాలు నిర్వహించి కొత్త ఓటర్లను నమోదు చేయాలని చెప్పారు. ఓటరు తొలగింపు ప్రక్రియలో తగిన జాగ్రత్తలు పాటించాలని పేర్కొన్నారు. ఓటరు జాబితా లో అర్హులైన ఓటర్లు నమోదు, ఓటర్ల తొలగింపు ప్రక్రియపై రాజకీయ పార్టీల నేతలతో సమావేశాలు నిర్వహించాలని తాహశీల్దారులకు సూచించారు. చెట్లు నరకడానికి వచ్చిన ప్రతిపాదనలు వెంటనే సమర్పించాలని చెప్పారు.

ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ జె. శివ శ్రీనివాసు, పాడేరు ఇన్చార్జి సబ్ కలెక్టర్ వి. అభిషేక్ ,రంపచోడవం సబ్ కలెక్టర్ శుభం బన్సల్, సర్వే సహాయ సంచాలకులు వై. మోహన రావు, 22 మండలాల తాహశీల్దారులు, సర్వే అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రావు గోపాలరావు కళాక్షేత్రమును గాలికి వదిలేసిన ప్రజా ప్రతినిధులు

## ధ్వజమెత్తిన ప్రజా సంఘాల ప్రతినిధులు




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** పట్టణ నడిబొడ్డున ఉన్న రావు గోపాలరావు కళ్యాణ మండపం ప్రజలకు అందుబాటులో లేకుండా నిరుపయోగంగా పడి ఉందని ప్రజా సంఘాల ప్రతినిధులు ఆవేదన వ్యక్తపరిచారు. సంవత్సరకాలం నుండి రావు గోపాల కళాక్షేత్రం ప్రజలకు అందుబాటులో లేకుండా నిరుపయోగంగా ఉన్న విషయం తెలిసినా స్థానిక మంత్రి ,ఎంపీ పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు . కళలకు నిలయమైన అనకాపల్లిలో అందరికీ అందుబాటు ధరలతో నగర నడిబొడ్డులో ఉన్న రావు గోపాల్ రావు కళా క్షేత్రం చూస్తుంటే బాధనిపిస్తుందని మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ విల్లూరి పైడారావు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ బొడ్డేడ అప్పారావు, ప్రజా సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ డాక్టర్ చిన్ని యాదవ్ ఆవేదన వ్యక్త పరిచారు. పట్టణంలో శాశ్వత అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేద సరి కదా ఉన్న వాటిని కూడా వాడుకోలేని స్థితిలో అధికార పార్టీ ప్రజాప్రతినిధులు ఉన్నారని అన్నారు. ప్రజా సంఘాలు ఎన్ని విన్నపాలు చేసినా ఎన్ని సమస్యలు లేవనెత్తినా అధికారులతో చెప్పి కనీసం చిన్న చిన్న పనులు కూడా చేయించుకోలేని పరిస్థితుల్లో ఈ ప్రజాప్రతినిధులు ఉన్నారని తమ ఆవేదన వ్యక్తపరిచారు,

రావు గోపాల్ రావు కళాక్షేత్రం లో మౌలిక సదుపాయాలు కల్పన విషయంలో సంబంధిత అధికారుల తో మాట్లాడి పట్టణ ప్రజలకు ఉపయోగపడే విధంగా క్షేత్రాన్ని తీర్చిదిద్దాలని ఈ ప్రకటన ద్వారా కోరుతున్నామనీ అన్నారు.

ఈ కార్యక్రమంలో బొడ్డు సోమరాజు ఆర్య వైశ్యా సంఘం నాయకులు, బొబ్బిలి గోవిందరాజులు మాజీ మున్సిపల్ కౌన్సిలర్ ,పల్లా సత్య అప్పారావు యాదవ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# రాష్ట్ర హాకీ పోటీలలో ఏపీ జట్టుకు ప్రాతినిధ్యం వహించిన యలమంచిలి క్రీడాకారులు



**యలమంచిలి, (విశాఖ సమాచారమ్):** హాకీ ఇండియా మొదటి సారిగా చెన్నైలో అక్టోబర్ లో నిర్వహించిన సబ్ జూనియర్ మెన్ సౌత్ జోన్ పోటీలలో హాకీ ఆంధ్రప్రదేశ్ 3 వ స్థానం సాధించింది.ఆంధ్రప్రదేశ్ హాకీ జట్టులో యలమంచిలి హాకీ క్రీడాకారులు పండూరి భరత్ కొశారు సూర్యలు ఎంపికై రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహించారని, ఈ జట్టుకు యలమంచిలి సీనియర్ హాకీ క్రీడాకారులు రవికుమార్ కోచ్ గా వ్యవహరించి జట్టును విజయపథంలో నిలిపారని అసోసియేషన్ సభ్యులు సోమవారం నాడు తెలిపారు. మొదటి సారి ప్రాతినిద్యంలోనే ఆంధ్రప్రదేశ్ జట్టుకు విజయం రావడం, ఆ జట్టులో యలమంచిలి క్రీడాకారులుండడం పట్ల స్థానిక హాకీ సీనియర్ క్రీడాకారులు హర్షం వ్యక్తం చేసారు.

# వైసీపీ ప్రజా ప్రతినిధులు బస్సు యాత్ర చేసే హక్కు లేదు



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** గిరిజన జాతి అస్తిత్వంపై సామూహిక అత్యాచారానికి పాల్పడిన వైసీపీ ప్రభుత్వం, గిరిజన ప్రజాప్రతినిధులు బస్ యాత్ర చేసే నైతిక హక్కు కోల్పోయారు అని వైసీపీ గిరిజన ప్రజాప్రతినిధులు గిరిజన జాతికి ఏమి చేసారని బస్ యాత్ర చేస్తారో ప్రజలకు తెలియజేయాలి అని జనసేన పార్టీ అరుకు పార్లమెంట్ ఇంచార్జీ వంపూరి గంగులయ్య అన్నారు,ఆయన పాడేరులో సోమవారం విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం గిరిజనుల అరాచకం పై ఆయన మాట్లాడుతూ

1.బహూశ బీసీ ఉపకులాలైన బోయవాల్మీకిలను, బెంథోరియలను ఎస్టీ జాబితాలో చేర్చి అసలైన గిరిజన జాతి అస్తిత్వానికి అత్యాచారం చేశామని అందుకు విజయసూచికగా బస్ యాత్ర చేస్తున్నామనా?

2.గిరిజన నిరుద్యోగుల కల్పతరువు జీవో నెం3 ని రివ్యూ పిటిషన్ వేసి రక్షించినందుకు విజయ దరహాసంతో బస్ యాత్ర చేస్తారా?

3.గిరిజన హక్కులు,చట్టాలు నిర్వీర్యమై పోతున్న పట్టించుకోకుండా ప్రభుత్వాలకు ప్రశ్నించకుండా కట్టుబానిసత్వం ప్రకటించి గిరిజనుల ఆత్మగౌరవాన్ని స్వేచ్ఛను తాకట్టు పెట్టినందుకు బస్ యాత్ర చేస్తారా?

4.గిరిజన ప్రాంతాల్లో అంతకంతకూ పెరుగుతున్న మాత శిశు మరణాలు అరికట్టి ప్రజారోగ్యవ్యవస్తను సక్రమంగా అమలు చేసినందుకుగాను బస్ యాత్ర చేస్తారా?

5.గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థి,విద్యార్థినులు మరణాలు పెరుగు తుంటే ప్రజాప్రతినిధులు సంతోష సంబరా లతో బస్ యాత్ర చేస్తున్నారా?

6.విద్యార్థులకు పసి ప్రాయంలోనే ఉప కులాల సిచ్చు అంటే ఏమిటో నేర్పించాలని చైల్డ్ ఇన్ఫో లో ఉపకులాల సిచ్చు పెట్టి రాక్షసనందం పొందినందుకుగాను బస్ యాత్ర చేస్తున్నారా?

7.గిరిజన అస్తిత్వమంటే మొట్టమొదటి సాంస్కృతిక పట్టుగొమ్మ ఒకొక్క తెగకు ఒక ప్రత్యేక భాష అటువంటి భాష బావి తరాలకు వరసత్వంగా ఇవ్వాలి కానీ మీరు వచ్చి ఈ భాష ఉపాధ్యాయులను తొలగించి భవిష్యత్ లో గిరిజన అస్తిత్వమంటే ఉండకూడదనే వెకిలి వికట్టహాసంతో ఈ బస్ యాత్ర చేస్తున్నారా?

8.గిరిజన ప్రజలు ప్రకృతి ఆరాధకులు వాళ్ళ సహజ సంపద దోపిడీ చెయ్యడానికి హైడ్రో పవర్ ప్రాజెక్ట్,అక్రమ మైనింగ్ కి రకరకాల కడప కంపెనీలకు కట్టబెట్టి తాయిలాలు పుచ్చుకున్నందుకు గుర్తుగా బస్ యాత్ర చేస్తున్నారా?

9.గత ప్రభుత్వాల నుంచి గిరిజన ప్రజలకు వచ్చే 27 పథకాలు రద్దు చేసి వారి ఎదుగుదలను అడ్డుకున్నామనే సంతోషంతో బస్ యాత్ర చేస్తున్నారా?

10. గ్రామస్థాయి మౌళిఖ సదుపాయాల కల్పనకోసం వెచ్చించే పంచాయితి(ఎస్టీ సబ్ ప్లాన్)నిధులు పక్కదారి మళ్లించి బొక్కినందుకు గాను బస్ యాత్ర చేస్తున్నారా?

11.ఉత్తమ విద్యాప్రతిభగల విద్యార్థులకు బెస్ట్ అవైలబుల్ స్కూల్ రద్దు చేసి వారి ఎదుగుదలను అడ్డుకున్నందుకు ఆనందంగా బస్ యాత్ర చేస్తున్నారా?

12.సంవత్సరానికి ఒక డిఎస్సి తీసి నిరుద్యోగులను ఆదుకున్నందుకు గాను బస్ యాత్ర చేస్తున్నారా?

13.గిరిజన నిరుద్యోగులకు ప్రత్యేక డిఎస్సి నిర్వహించి ఆదుకున్నందుకా బస్ యాత్ర చేస్తున్నారు?

14.జోనల్ విధానంలో గిరిజన నిరుద్యోగుల అవకాశాలను డెబవతీసినందుకు సంతోషం పట్టలేక బస్ యాత్ర చేస్తున్నారా? అని 14 ప్రశ్నలు సంధించారు, రాష్ట్రంలో అన్నివర్గాల ప్రజలు గిరిజనులు నిజంగానే తమ ఉనికి, అస్తిత్వం, అభివృద్ధి వంటి విషయాలపై ఆలోచన చెయ్యాలని కోరారు ఆ చైతన్యం వారిలో నిజంగానే కలిగితే మీరు నిర్వహించే బస్ యాత్రకి ఒక్క గిరిజనుడు కూడా హాజరు కారు? కాలేరు?.గిరిజన ప్రజలారా యావత్ జాతినుద్దేశించి చెప్తున్నాం ఈ వైసీపీ ప్రభుత్వం మన జాతిపై మన అస్తిత్వంపై సామూహిక అత్యాచారానికి పాల్పడిన మాట వాస్తవం. మనల్ని నిలువునా ముంచి మోసం చేసిన మాట జగమెరిగిన సత్యం. ఇప్పటికైనా మేలుకో ఇకనైనా జాతి జాగృతికోసం ఆలోచించు. ఈ రాక్షసపాలన గిరిజనులపై చేసే అంతర్గత యుద్ధాలపై నీకు నువ్వుగా చైతన్యవంతుడు కావాలి. ని జాతిక్షేమం కోసం నువ్వే పోరాడాలి.జాతి ద్రోహుల్ని నమ్మి మీ అస్తిత్వాన్ని అత్యాచారం చేసే రాక్షస మూకల చేతులకు మీ రక్షణ బాధ్యత అప్పగించొద్దు. మీకు మీరే కాపాడుకోవాలి. మేలుకోండి గిరిజనులారా భవిష్యత్ కోసం ఆలోచన చెయ్యండి. గిరిజన సోదరి,సోదరులారా సమర్థవంతమైన నాయకత్వం ఎన్నుకోవడంలో గిరిజన సమూహాలు చేసిన పొరపాటు కారణంగా ఈ ప్రపంచంలో కనుమరుగైన గిరిజన జాతులెన్నో అంతరించిపోయాయని గిరిజన ప్రజలకు ఈ సందర్భంగా పిలుప ునిస్తున్నాము.

డా..వంపూరు గంగులయ్య జనసేనపార్టీ ఇన్చార్జ్ పాడేరు. అరకు పార్లమెంట్ అన్నారు.

## రిజర్వేషన్ల కోసం మరాఠా ప్యానెల్ నివేదికను మహారాష్ట్ర కేబినెట్ ఆమోదించింది



ముంబయి: ఊహించిన రీతిలో, మరాఠా కోటాల సమస్యపై రిటైర్డ్ జస్టిస్ సందీప్ షిండే కమిటీ సమర్పించిన ప్రాథమిక నివేదికను మహారాష్ట్ర క్యాబినెట్ మంగళవారం ఇక్కడ ఆమోదించింది. నిజాం కాలం నాటి కుంబీ-మరాఠా కుల ధృవీకరణ పత్రాలను నిర్ధారించే ప్రక్రియపై జస్టిస్ షిండే కమిటీ సోమవారం తన నివేదికను అందజేసింది, గత నెల రోజులుగా పరిశీలించిన 1.72 కోట్ల డాక్యుమెంట్లలో 11,530 సర్టిఫికేట్లను కనుగొన్నారు. ఇది కూడా చదవండి - సంయమనం పాటించండి లేదా సానుభూతి కోల్పోండి, కోటా హింస విస్తరిస్తున్నందున జరాంగే-పాటిల్‌కి సిఎం, తదనుగుణంగా మరాఠాలకు 'కుంబీ కులం' సర్టిఫికేట్‌లు జారీ చేయబడతాయి, ఇది కోటాలకు అర్హతను కలిగిస్తుంది, శివబా సంఘటన నాయకుడు మనోజ్ జారంగే-పాటిల్ డిమాండ్ చేశారు. , జల్నాలో వీరి నిరవధిక నిరాహార దీక్ష ఏడో రోజుకు చేరుకుంది. ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే అధ్యక్షతన జరిగిన క్యాబినెట్‌లో డిప్యూటీ సీఎంలు దేవేంద్ర ఫడ్నవీస్, అజిత్ పవార్‌లు పాల్గొనడంతో పాటు మరాఠా కోటాలకు సంబంధించిన ఇతర అంశాలపై కూడా చర్చించారు.

# అరుంధతి నగర్‌లో ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ప్రతి పేదవాడు కార్పొరేట్ వైద్య సేవలు ఉచితంగా పొందేందుకు ప్రభుత్వం ప్రతి గ్రామంలో ఏర్పాటు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను వినియోగించుకోవాలని అనకాపల్లి వైకాపా పార్లమెంటరీ పరిశీలకులు శ్రీ దాడి రత్నాకర్ అన్నారు. పట్టణంలోని గవరపాలెం 19వ సచివాలయం పరిధిలో అరుంధతినగర్ ఆరోగ్య కేంద్రం పరిధిలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం జరిగింది. 80వ వార్డు పరిధి కార్పొరేటర్ కొణతాల నీలిమా భాస్కర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అనకాపల్లి వైకాపా పార్లమెంటరీ పరిశీలకులు రత్నాకర్ పాల్గొని వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం సభలో మాట్లాడారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందన్నారు అనంతరం శిబిరంలో ఏర్పాటుచేసిన పౌష్టికాహార స్టాల్ని, మందుల పంపిణీని పరిశీలించారు. రోగుల్ని పరీక్షించేందుకు శిబిరంలో సాధారణ వైద్య పరీక్షలతోపాటు గుండెకు సంబంధించిన వ్యాధులు, ఎముకలు, కీళ్ల అరుగులు, మోకాళ్ల నొప్పులతో బాధపడుతున్నవారు పరీక్షలు చేయించు కున్నారు. వారికి ఉచితంగా మందులు అంద జేశారు. కంటి వైద్య నిపుణులు దృష్టి లోపం ఉన్నవారిని పరీక్షించి మందులు ఉచితంగా అందజేశారు. అవసరమైన వారికి శస్త్ర చికిత్స చేసేందుకు విశాఖలోని శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రికి బస్సులో తరలించి అక్కడ ఆపరేషన్లు చేసి ఉచితంగా మందులు అందించిన అనంతరం తిరిగి వారి గ్రామాలకు ఉచితంగా తరలిస్తామని తెలియ జేశారు. కార్యక్రమంలో పాల్గొన్న పాలిమేర శివ అప్పారావు, పెట్ల నాగేశ్వరరావు, కాండ్రేగుల సన్యాసినాయుడు, కాండ్రేగుల రాము, ఆళ్ల శంకర్రావు, కోరిభిల్లి ఆరుద్ర, పీలా రాజేష్, దాడి త్రినాథ్, మద్దాల భీమేష్, పెంటకోట సంతోష్, పట్ల పరదేశ్ నాయుడు, కాండ్రేగుల శ్యామ్, కోటిపల్లి శ్రీను, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గృహ సారదులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ కు ఘన నివాళులు



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** భారత రత్న సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ జయంతి వేడుకలను ఐటిడి ఏ లో ఘనంగా నిర్వహించారు. వల్లభ్ భాయ్ పటేల్ చిత్రపటానికి పూల మాల వేసి ఐటిడిఏ పిఓ వి. అభిషేక్ మంగళవారం నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటంలో సాహసోపేతమైన పోరాటం ఆయనకు ఉక్కు మనిషి అనే బిరుదు తెచ్చిపెట్టిందన్నారు. స్వాతంత్ర్యం అనంతరం సంస్థానాలు విలీనానికి కృషి చేసారని అన్నారు. భారత దేశానికి డా. బి. ఆర్. అంబేద్కర్ రాజ్యాంగాన్ని అందిస్తే రాజ్యాంగానికి సమర్ధవంతంగా అమలు చేసి భారత ప్రధమ హెూంమంత్రిగా పటేల్ దేశానికి ఒక రూపం ఇచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ ఎ ఎ ఓ కుమార్, ఐటిడి ఏ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా 400 టోకెన్స్ జారీ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ తూర్పు నియోజకవర్గం జివిఎంసి 22వ వార్డు లో సచివాలయం 1086147 పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా 400 టోకెన్స్ జారీ చేయడం జరిగినది ఈ యొక్క కార్యక్రమానికి పీతల గోవింద్ డైరెక్టర్ ఏపీ స్టేట్ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ,మహిళా అధ్యక్షురాలు వంకర శశికళ, కన్వీనర్ రావాలు ,పైడి శ్రీను, భాష ,స్వాతి ,పాల్గొన్నారు.

# చంద్రబాబుకు బెయిల్ పై కిడారి సంబరాలు



**పాడేరు/అరకువెలి, (విశాఖ సమాచారమ్):** అరకు నియోజకవర్గం అరకువేలి మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడుకు స్కిల్ స్కామ్ కేసులో హైకోర్టులో బెయిల్ మంజూరు చేయడంతో తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గ ఇంచార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో బాణా సంచాలు కాల్చి సంబరాలు చేసుకోవడం జరిగింది ఈ సందర్భంగా మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ ఎప్పటికి న్యాయమే గెలుస్తుందని అన్యాయంగా అక్రమంగా చంద్రబాబును అరెస్టు చేసి జైలో పెట్టారని కానీ అంతిమంగా న్యాయమే గెలిచిందని కావాలని వైసీపీ జగన్ రెడ్డి ప్రభుత్వం అనేక కేసులు పెట్టడానికి చూస్తుందని రాబోయే 2024 ఎన్నికలో తెలుగుదేశం పార్టీ గెలుస్తుందనీ కావాలని చంద్రబాబును కుట్రపూరితంగా అక్రమంగా అరెస్టు చేశారని ప్రజలందరూ గమనిస్తున్నారని ఎన్ని కుట్రలు చేసిన అంతిమంగా న్యాయమే గెలిచిందని మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి శ్రావణ్ కుమార్ తో పాటు మాజీ జెడ్పీటీసీ రమేష్ మాజీ వైస్ ఎంపీపీ పొద్దు అమ్మన్న క్లస్టర్ ఇంచార్జీ లు సాయిరాం రమేష్ యూనిట్ ఇంచార్జీ లు ద్రౌపతి కళావతి అప్పలరాజు రాజు డేవిడ్ నూకరత్నం మండల మహిళా వైస్ ప్రెసిడెంట్ ఇచ్చావతి పద్మపురం వార్డు సభ్యులు ప్రేమ్ టీడీపీ నాయకులు కామేష్ సునీల్ నాగేష్ సుబ్బారావు కిరణ్ విజయ్ సాగర్ పద్మావతి తదితరులు పాల్గొన్నారు

## జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రజలకు ఒక వరం లాంటిది



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** మండలంలోనీ బవులవాడ గ్రామంలో ఎంపీయుపి పాఠశాల వద్ద జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని మంగళవారం నిర్వహించారు. మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు గొర్లి సూరిబాబు హాజరై శిబిరాన్నిప్రారంభించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాల్స్ ను పరిశీలించారు. అక్కడ అందుతున్న వైద్య సేవలపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ సూరిబాబు మాట్లాడుతూ ప్రత్యేక వైద్య నిపుణుల ఆధ్వర్యంలో ఇటువంటి శిబిరాలు గ్రామీణ స్థాయిలో ఇప్పటివరకు ఏ ముఖ్యమంత్రి ఏర్పాటు చేయలేదని, ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఇది ఒక వరం లాంటిదని తెలిపారు. ఇటువంటి అద్భుత కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. అలాగే ఎంపీపీ ప్రతి ఒక్కరి దగ్గరకు వెళ్ళి సురక్ష క్యాంపులో అందుతున్న సౌకర్యాలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మజ్జి లక్ష్మి, మజ్జి వెంకట అప్పారావు, దాడి కుమార్, రామకృష్ణ , కాళి,వెంకటరావు,ఎంపీడీవో, ఎంఈఓ, ఈఓపిఆర్డి, ఎసిడిపిఓ, స్పెషలిస్ట్ డాక్టర్లు, అంగన్వాడి సూపర్వైజర్లు,గ్రామ కార్యదర్శి, వార్డు మెంబర్లు,సంబంధిత అధికారులు,వాలంటీర్స్, హెల్త్ సూపర్వైజర్, సచివాలయం సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పాడేరు - శ్రీకాకుళం బస్సు కోసం ఏబీవీపీ నేతల విజ్ఞప్తి

**పాడేరు, (విశాఖ సమాచారమ్):** ఈరోజు ఏబీవీపీ ఆధ్వర్యంలో పాడేరు నుంచి శ్రీకాకుళం జిల్లా వరకు గతంలో నడుపుతున్న ఆర్టీసీ బస్సు పునః ప్రారంబించాలని ఈరోజు ఆర్టీసీ సిబ్బందికి ఏబీవీపీ నాయకులు వినతిపత్రం అందజేయడం జరిగింది ఈ సందర్భంగా ఏబీవీపీ గిరిజన విద్యార్థుల విభాగం రాష్ట్ర కన్వీనర్ అంగనైని ఆనంద్ మాట్లాడుతూ గతంలో పాడేరు నుంచి వయా విజయనగరం మీదుగా శ్రీకాకుళం వరకు ఆర్టీసీ బస్సు సర్వీస్ ఉండటం వల్లన సామాన్య ప్రజలకు, ఉద్యోగస్థులకు, విద్యార్థులకు ప్రయాణం సులభతరం ఉండేదాని ప్రస్తుతం శ్రీకాకుళం బస్సు సర్వీస్ నిలుపుదల చేయడం వల్లన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అయన తెలిపారు కాబట్టి ఆర్టీసీ అధికారులు ప్రయాణికుల దృష్టిలో పెట్టుకొని పాడేరు నుంచి వయా విజయనగరం మీదుగా శ్రీకాకుళం వరకు పునః ప్రారంభించాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు సుబ్బారావు, పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు.


విశాఖ సమాచారమ్
ప్రతులకు, ప్రకటనలకు
సెల్: 9393949345
8247526179


# అవంతిని మళ్ళీ గెలిపించండి : జగ్గుపల్లి

**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** ప్రజల సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యం గా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని చేపడుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు అయిన ముత్తంశెట్టి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా కార్పొరేటర్ అక్కరమాని పద్మావతి రామానాయుడు పిలుపు మేరకు వార్డు ప్రెసిడెంట్ జగ్గుపల్లి ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.

జగ్గుపల్లి ప్రసాద్ మాట్లాడుతూ నిరంతరం ప్రజలు మధ్యకు వెళ్ళి వారికి చేయగలగిన సేవలన్నీ అందిస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తోడ్పాటు తో భీమిలి ని సంక్షేమం అభివృద్ధి రెండు కళ్ళు గా చేసుకొని సుస్థిరమైన సుభిక్షమైన వివక్ష చూపని పాలన అందించే అవంతి ని మనమంతా కష్టపడి పని చేసి రాబోయే ఎన్నికల్లో గెలిపించాలని పిలుపునిచ్చారు.

కార్యక్రమం ను ఉద్దేశించి అవంతి శ్రీనివాసరావు మాట్లాడుతూ పేద ప్రజలు వైద్యం కోసం ఎలాంటి ఇబ్బంది పడకుండా చేయి పట్టుకొని నడిపించి జనం ఆరోగ్య సమస్యలు తెలుసుకోవడం తో పాటు వాటిని పరిష్కరించే బహుత్తరమైన జగనన్న సురక్ష కార్యక్రమం కి ప్రభుత్వం శ్రీకారం చుట్టడం



విదితమే, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పరిపాలనా ఆలోచనా విధానం లో వైద్య విధానంలో దేశంలోనే మిగతా ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ తరహాలో ప్రజలు ఆరోగ్యం ప్రత్యేక శ్రద్ధ వహించి ఇలాంటి ఉచితం తో కూడిన వైద్యం చేసే సాహసం దైర్యం దేశం లో ఏ ప్రభుత్వం చేయలేదని ఇలా చేయడం ఒక్క జగనన్న ఆలోచనకే సాద్యం అయిందని, పేద మధ్యతరగతి బుడుగు బలహీన వర్గాల ప్రజలు కి మంచి కార్పొరేట్ స్థాయి వైద్యం అందించాలనే ఉద్దేశంతో ఇప్పటికే రాష్ట్రంలో పల్లె పట్టణాలు లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు నిర్మాణం చేపట్టి నైపుణ్యం కలిగిన వైద్యులును ఏర్పాటు చేసామని దీని వలన ఖరీదైన వైద్యం అందక మరణాలు పాలు అయ్యే ప్రతీ పేదవాడికి వైద్యం అందించామని, ఉచిత వైద్యం విషయంలో తండ్రి ఒక అడుగు వేస్తే ఆయన కుమారుడు పది అడుగులు వేసి ఎన్నో నూతన సంస్కరణలు చేయడంతో పాటు కోరోనా సమయం లో కూడా ఎన్నో వైద్య సేవలు అందించడాన్ని దేశ ప్రధాని మెచ్చుకోవడం తో పాటు యావత్తు దేశం చూసిందని అంతేకాక దేశంలో ఏ ప్రభుత్వం నిర్మించలేని విదంగా 15 మెడికల్ కాలేజీ లు నిర్మాణం చేపట్టిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అని ఈరోజు నేను ప్రాతినిధ్యం వహించిన భీమిలి నియోజకవర్గంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు నిర్మాణం చేపట్టడం తో పాటు రాష్ట్రం మొత్తం మీద ఆయుర్వేద వైద్య కేంద్రం ఆనందపురం మండలం శొంట్యాం లో నిర్మాణం చేపట్టడం చాలా సంతోషం గా ఉందని ,ప్రజలు అందరూ ఈ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ని వినియోగించు కావాలని,నాయకులు కూడా బాధ్యత తో కార్యక్రమం విజయవంతం చేయాలని పిలుపు ఇస్తూ మాట్లాడారు.

అనంతరం అవంతి చేతులు మీదుగా వైద్య పరీక్షలు చేయించుకున్న వారికి ఉచిత మందులు కిట్టులను అందివ్వడం జరిగింది

అనంతరం అంగన్వాడీ కేంద్రం వారు ఏర్పాటు చేసిన వివిద స్టాల్స్ లను అవంతి గారు పర్యవేక్షించడం జరిగింది.

సుదీర్ఘ వైద్య సేవలు అందిస్తున్న వైద్యులను అవంతి చేతులు మీదుగా ఘనంగా సన్మానించడం జరిగిందిలి

ఈ కార్యక్రమంలో వార్డు వైసిపి పార్టీ శ్రేణులు - వైద్యులు - వైద్య బృందం - ఆశా వర్కర్లు - అంగన్వాడీ టీచర్లు - సచివాలయం కన్వీనర్ లు గృహ సారథులు - కార్యకర్తలు - ప్రజలు పాల్గొన్నారు.

## ఆంధ్రా షెల్లీ దేవులపల్లి కృష్ణశాస్త్రి జయంతి (నవంబర్ 1)

దేవులపల్లి కృష్ణశాస్త్రి తెలుగు కవి. తెలుగు భావ కవితా రంగంలో కృష్ణశాస్త్రి ఒక ముఖ్య అధ్యాయం. ఆయన రేడియాలో లలితగీతాలు, నాటికలు, సినిమాల్లో పాటలు రాయడం ద్వారా ప్రఖ్యాతి పొందారు . 1929 లో రవీంద్రనాధ టాగూరును కలసిన తరువాత ఆయన కవిత్వంలో భావుకత వెల్లివిరిసింది. 1945లో ఆకాశవాణిలో చేరి అనేక పాటలు, నాటికలు రచించారు .

దేవులపల్లి కృష్ణశాస్త్రి తూర్పు గోదావరి జిల్లా, పిఠాపురం దగ్గరలోని రావు వారి చంద్రపాలెం అనే గ్రామంలో ఒక పండిత కుటుంబంలో 1897 నవంబరు 1న జన్మించారు . వీరి తండ్రి, పెదతండ్రి గొప్ప పండితులు. వారింట్లో నిరంతరం ఏదో సాహిత్యగోష్ఠి జరుగుతూ ఉండేది. కృష్ణశాస్త్రి చిన్న వయసునుండే రచనలు ఆరంభించారు . పిఠాపురం హైస్కూలులో ఈయన విద్యాభ్యాసం సాగింది. పాఠశాలలో తన గురువులు కూచి నరసింహం, రఘుపతి వెంకటరత్నం ఆంగ్ల సాహిత్యంలో తనకు అభిరుచి కల్పించారని దేవులపల్లి చెప్పుకున్నారు . 1918లో విజయనగరం వెళ్ళి డిగ్రీ పూర్తి చేసి తిరిగి కాకినాడ పట్టణం చేరారు . పెద్దాపురం మిషన్ హైస్కూలులో ఉపాధ్యాయవృత్తి చేపట్టారు .

ఆ కాలంలో వ్యావహారిక భాషావాదం, బ్రహ్మసమాజం వంటి ఉద్యమాలు ప్రబలంగా



ఉన్నాయి. కృష్ణశాస్త్రి తన అధ్యాపక వృత్తిని వదలి బ్రహ్మసమాజంలో చురుకుగా పాల్గొన్నారు . అదే సమయంలో సాహితీ వ్యాసంగం కూడా కొనసాగించారు . 1920లో వైద్యంకోసం రైలులో బళ్ళారి వెళుతూండగా ప్రకృతినుండి లభించిన ప్రేరణ కారణంగా "కృష్ణపక్షం కావ్యం" రూపు దిద్దుకొంది. 1922లో భార్యా వియోగానంతరం అతని రచనలలో విషాదం అధికమయ్యింది.

తరువాత మళ్ళీ వివాహం చేసుకొని, పిఠాపురం హైస్కూలులో అధ్యాపకునిగా చేరారు . కాని పిఠాపురం రాజుగారికి కృష్ణశాస్త్రి భావాలు నచ్చలేదు. కృష్ణశాస్త్రి ఆ ఉద్యోగం వదలి బ్రహ్మసమాజంలోను, నవ్య సాహితీసమితిలోను సభ్యునిగా, భావ కవిత్వోద్యమ ప్రవర్తకునిగా దేశమంతటా ప్రచారంలో పాల్గొన్నారు . ఈ సమయంలో ఎందరో కవులతోను, పండితులతోను పరిచయాలు కలిగాయి. ప్రాచ్య, పాశ్చాత్య సాహిత్యాన్ని అధ్యయనం చేశారు . పిఠాపురంలోని హరిజన వసతి గృహంతో సంబంధం ఏర్పరచుకొని హరిజనోద్ధరణ కార్యక్రమాలలో పాల్గొన్నందున బంధువులు అతనిని వెలివేశారు. అయినా వెనుకాడని కృష్ణశాస్త్రి వేశ్యావివాహ సంస్థను ఏర్పాటు చేసి ఎందరో కళావంతులకు వివాహాలు నిర్వహించారు . సంఘ సంస్కరణా కార్యక్రమాలు నిర్వహిస్తూనే "ఊర్వశి" అనే కావ్యం వ్రాశారు .

1933-41 మధ్య కాలంలో కాకినాడ కాలేజీలో తిరిగి అధ్యాపక వృత్తిని చేపట్టారు . 1942లో బి.ఎన్.రెడ్డి ప్రోత్సాహంతో మల్లీశ్వరి చిత్రానికి పాటలు వ్రాశారు . తరువాత అనేక చిత్రాలకు సాహిత్యం అందించారు . 1957లో ఆకాశవాణిలో చేరి తెలుగు సాహిత్య ప్రయోక్తగా అనేక గేయాలు, నాటికలు, ప్రసంగాలు అందించారు ..

భావ కవిగా, 'ఆంధ్రా షెల్లీ 'గా ప్రసిద్ధులైన దేవులపల్లి వేంకట కృష్ణశాస్త్రి... బి.ఎన్.రెడ్డి ప్రోత్సాహంతో 'మల్లీశ్వరి (1951)'తో చిత్రరంగంలో అడుగుపెట్టారు. సినిమా పాటకు కావ్య గౌరవం కలిగించారు. ఆపాత మధురమైన కృష్ణశాస్త్రి సాహిత్యం ఇక్షురసార్ణవం వంటిదని శ్రీశ్రీ శ్లాఘించారు. లాలిత్యం, సారళ్యం, ప్రకృతి సౌందర్యం - కృష్ణశాస్త్రి పాటల్లోని ప్రధాన లక్షణాలు. భావోద్వేగాలకు, హృదయ స్పందనలకు అక్షర రూపమిచ్చి భావ కవితలంత సుకుమారంగా ప్రణయ విరహ గీతాల్ని రాసిన కవి. ఆత్మ నివేదన, ఆరాధన గల భక్తిగీతాలు కూడా అనేకం. రాజమకుటం, సుఖదుఃఖాలు, కలిసిన మనసులు, అమెరికా అమ్మాయి, గోరింటాకు మొదలైన చిత్రాల్లో 170 పాటలు మాత్రమే రాసిన కృష్ణశాస్త్రి, ఈ పన్నెండుగురు పద నిర్దేశకుల్లోనూ తక్కువ పాటలు రాసిన కవి.

'భక్త ప్రహ్లాద (1931)'తో ప్రారంభమైన తెలుగు సినిమా పాట ఎనభయ్యో పడిలో అడుగుపెట్టింది. ఈ ఎనిమిది పదుల కాలంలో సుమారు 400 మంది కవులు దాదాపు 34 వేల పాటల్ని (అనువాద గీతాల్ని మినహాయించి) రాశారు.

గొప్ప వక్తగా, రచయితగా, భావకవుల ప్రతినిధిగా పేరుపొందిన కృష్ణశాస్త్రి గొంతు 1963లో అనారోగ్య కారణంగా మూగవోయింది. కాని అతని రచనా పరంపర కొనసాగింది. అతనికి అనేక సన్మానాలు ప్రశంసలు లభించాయి. 1980 ఫిబ్రవరి 24న కృష్ణశాస్త్రి మరణించారు .

1975 లో ఆంధ్ర విశ్వవిద్యాలయం కళాప్రపూర్ణ అవార్డు తో వీరిని గౌరవించింది. 1976 లో భారత ప్రభుత్వం చే పద్మ భూషణ్ ను అందుకున్నారు. 1978 లో వీరు -సాహిత్య అకాడమీ అవార్డు అందుకున్నారు.

డా. జె. వి. ప్రమోద్ కుమార్
పైడిమెట్ట 9490833108.

# రైలు ప్రమాద బాధిత కుటుంబాలకు భారీ పరిహారం ప్రకటించిన ముఖ్యమంత్రి



**విజయనగరం:** రైలు ప్రమాదం లో గాయపడిన వారికి జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాస రావు, జిల్లా కలెక్టర్ నాగ లక్ష్మి మంగళవారం సర్వజన ఆసుపత్రి లో బాధితులకు స్వయంగా కోటి 2 లక్షల విలువైన చెక్కులను అందజేశారు. ప్రతి బాధితుని వద్దకు వెళ్లి ముఖ్యమంత్రి గారు ప్రకటించిన పరిహారాన్ని అందజేస్తున్నాని చెప్పి, పూర్తిగా కోలుకున్న తర్వాతనే వైద్యుల సలహా మేరకు ఇంటికి వెళ్ళాలని చైర్మన్ తెలిపారు. మెరుగైన వైద్యాన్ని ఉచితం గా అందించాలని ముఖ్య మంత్రి గారే స్వయంగా చెప్పారని, చెక్కులను మీ ఖాతాలకు వేసుకొని పూర్తిగా కోలుకునే వరకు మందులను కూడా వాడి ఆరోగ్యంగా ఉండాలని వారితో అన్నారు.

అనంతరం చైర్మన్ మజ్జి శ్రీనివాస రావు మీడియా తో మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన రెడ్డి తన జిల్లా పర్యటనలో కంటకాపల్లి రైలు ప్రమాద దుర్ఘటనలో మృతుల కుటుంబాలను , క్షత గాత్రులను, వారి బాధను విని, చూసి చలించిపోయారని, తొలుత క్షత గాత్రులకు 2 లక్షల పరిహారం ఇవ్వాలని నిర్ణయించినప్పటికీ ప్రత్యక్షంగా బాధితులను, వారి బాధలను చూసిన మీదట గాయాలను బట్టి 3 కేటగరీ లుగా చేసి పరిహారం మొత్తాన్ని పెంచారని చైర్మన్ తెలిపారు. ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబానికి రూ.10 లక్షలు, శాశ్వత అంగ వైకల్యం పొందిన వారికి రూ.10 లక్షలు పరిహారాన్ని ప్రకటించారని, అదేవిధంగా గాయపడ్డ వారిలో నెల రోజుల్లోపు కోలుకొని ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయిన వారికి రూ .2 లక్షలు ఇవ్వాలని ఆదేశించారని , నెల రోజులకు పైగా ఆసుపత్రిలో ఉంచి వైద్య చికిత్స అందించాల్సిన అవసరం ఉన్న వారికి రూ.5 లక్షలు పరిహారాన్ని అందించాలని ముఖ్యమంత్రి ఆదేశించారని తెలిపారు. ఈ విధంగా జిల్లాలో 3 వ కేటగరీ క్రింద 10 లక్షల పరిహారంకు అర్హతగల 3 మందిని, 2 వ కేటగరీ క్రింద 5 లక్షల పరిహారానకి 10 మందిని, 1 వ కేటగరీ క్రింద 2 లక్షల పరిహారానికి 11 మందిని ఎంపిక చేసినట్లు తెలిపారు. ఆ మేరకు మంగళవారం సర్వజన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారి కుటుంబాలకు ఒక కోటి 2 లక్షల రూపాయల చెక్కులను అందజేశారు. మరో 30 లక్షల రూపాయలను వేర్వేరు ఆసుపత్రులలో ఉన్న బాధితులకు అందజేయడం జరుగుతుందన్నారు. అదే విధంగా మృతి చెందిన 13 మందికి వారి ఖాతాలలో నేరుగా కోటి 30 లక్షల రూపాయలను జమ చేసినట్లు తెలిపారు.

ఈ కార్యక్రమం లో సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. అనిలా సునందిని, డి.సి.హెచ్.ఎస్. డా. గౌరీ శంకర్, మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డా. పద్మలీల, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. భాస్కర రావు, వైద్యాధికారులు పాల్గొన్నారు.

## డాక్టర్ అమృత ప్రీతి నేతృత్వంలో ఉచిత ఈ ఎన్ టి, వైద్య శిబిరం




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** నగరంలో స్థానిక, రాణి చంద్రమణి దేవి ప్రభుత్వ ప్రభుత్వ హాస్పిటల్ ప్రాంగణంలో,,, ప్రముఖ డాక్టర్ అమృత ప్రీతి నేతృత్వంలో, ఉచిత ఈ ఎన్ టి వైద్య శిబిరం నిర్వహించారు , ఈ వైద్య శిబిరానికి.100 మంది దాటి అధిక సంఖ్యలో పేషెంట్లు, హాజరయ్యారు.. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని డాక్టర్ . డాక్టర్ అమృత ప్రీతి మాట్లాడుతూ. విశాఖ జిల్లా సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్. వారి కోరిక మేరకు రాణి చంద్రమనేదేవి హాస్పిటల్ లో ఈ శిబిరం నిర్వహించామని దీనికి విశేష స్పందన లభించినందుకు ఆనందదాయకముగా ఉందని. తెలియజేశారు. నగరంలో ఇంత వరకు... చాలా ఉచిత శిబిరాలు నిర్వహించామని ఈ ఎన్ టి కి సంబంధించిన . మందులతోపాటు ఎండోస్కోపీ: ఆడియాలజీ: తదితర టెస్టులు అన్నీ కూడా ఉచితంగా చేస్తున్నామని తెలియజేశారు: భవిష్యత్తులో కూడా సంవత్సరానికి ఐదు ఉచిత క్యాంపులు నిర్వహిస్తామని తెలియజేశారు' రాష్ట్రంలో ఆడియాలజిస్ట్ లక్ష్మి సేవలు అనిర్వచనీయమని పలువురు వైద్యులు ప్రశంసించారు, ఈ క్రమంలో, ఆడియాలజిస్ట్ లక్ష్మి, సినీ నటి మాధవి లత తదితరులు పాల్గొన్నారు.







# జైహనుమాన్ అన్నదానం ట్రస్టు ఆధ్వర్యంలో ప్రతి శనివారం, మంగళవారం అన్నదానం

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జై హనుమాన్ అన్నదానం ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతి మంగళ, శని వారాల్లో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని జై హనుమాన్ ట్రస్ట్ చైర్మన్ ఇల్ల రాజు అన్నారు..విశాఖ లక్ష్మీటాకీస్ వద్ద ఉన్న జై హనుమాన్ ఆలయం వద్ద దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఈ రోజు మహా అన్నదానాన్ని ఏర్పాటు చేశారు..ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ఛైర్మెన్ ఇళ్ల రాజు మాట్లాడుతూ ఈ రోజు నిర్వహిస్తున్నా మహా అన్నదానం లో సుమారు 2వేల మందికి అన్న ప్రసాదాన్ని ఏర్పాటు చేశామని అన్నారు..అలానే జై హనుమాన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిత్యం ప్రతి మంగళ,శనివారాల్లో ఆలయం వద్ద అన్నదానం కార్యక్రమంలో




ఎంతో మంది పేదప్రజలు వచ్చి స్వామి ప్రసాదాన్ని స్వీకరిస్తారని అన్నారు..

గత 23 సంవత్సరాల నుంచి ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించడం జరుగుతుంది అని అన్నారు.

ప్రతి మంగళ శనివారాల్లో సుమారు 200 మంది వచ్చి స్వామి అన్నదాన ప్రసాదాన్ని స్వీకరిస్తారని అన్నారు.

ఈ ట్రస్ట్ తరపున భోజనాలు పెట్టడం ట్రస్ట్ చైర్మన్ గా చాలా ఆనందకరంగా ఉందని భగవంతుడు సహకరిస్తే ప్రతిరోజు నిత్యం అన్నదానమ్ చేసేందుకు ప్రయత్నిస్తానని ఆయన చెప్పేరు.. అయితే నా సంకల్పానికి భగవంతుని అనుగ్రహం కూడా తోడవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని ఆయన అన్నారు..ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది టి బుజ్జి కోదండ తదితరులు పాల్గొన్నారు.




# చంద్రబాబుకు ఏపీ హైకోర్టు ఐదు షరతులు.. !




స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడికి మధ్యంతర బెయిల్ లభించింది. అనారోగ్య కారణాల రీత్యా బెయిల్ మంజూరు చేస్తూ ఏపీ హైకోర్టు తీర్పును వెల్లడించింది. నాలుగు వారాలపాటు కోర్టు బెయిల్ మంజూరు చేసింది. 1 లక్ష పూచీకత్తు, 2 షూరిటీలు సమర్పించాలని ఆదేశించింది కోర్టు.. అలాగే మరో నాలుగు షరతుల్ని కూడా విధించింది. చంద్రబాబుకు బెయిల్ రావడంతో టీడీపీ శ్రేణులు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు.మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఏపీ హైకోర్టులో బిగ్ రిలీఫ్ దక్కింది. స్కిల్ డెవలెప్‌మెంట్ కేసులో నాలుగు వారాల పాటూ బెయిల్ మంజూరు చేస్తూ జస్టిస్ తల్లాప్రగడ మల్లికార్జునరావు తీర్పును వెల్లడించారు. అయితే బెయిల్ మంజూరు చేస్తూ ఇచ్చిన తీర్పులో ఐదు షరతులు ఉన్నాయి. చంద్రబాబు రూ.1 లక్ష పూచీకత్తు, 2 షూరిటీలు సమర్పించాలని కోర్టు ఆదేశించింది. ఆయన సొంత ఖర్చులతో ఏ ఆస్పత్రిలోనైనా ట్రీట్మెంట్ తీసుకోవచ్చని తెలిపారు. అలాగే చంద్రబాబు వైద్యానికి సంబంధించిన వివరాలను.. సీల్డ్ కవర్‌లో రాజమహేంద్రవరం సెంట్రల్ జైలు సూపరింటెండెంట్, ట్రయల్ (ఏసీబీ) కోర్టుకు ఇవ్వాలన్నారు.ప్రత్యక్షంగా కానీ పరోక్షంగా కానీ కేసును ప్రభావితం చేయొద్దని.. నవంబర్ 28న సా.5 గంటలకు సరెండర్ కావాలని కోర్టు ఆదేశించింది. ఆరోగ్య కారణాలతో మంజూరు చేసిన బెయిల్ కాబట్టి.. ఇల్లు, ఆసుపత్రికి మాత్రమే పరిమితం కావాల్సి ఉంటుందని చెబుతున్నారు. జైలు అధికారులకు కోర్టు నుంచి ఉత్తర్వులు అందిన తరువాత ప్రొసీడింగ్స్ మేరకు చంద్రబాబు విడుదల చేస్తారు. చంద్రబాబు ఎన్ ఎస్ జి సెక్యూరిటీ పరిధిలో ఉండడంతో జిల్లా ఎస్పీకి జైలు అధికారులు సమాచారం ఇస్తున్నారు.

చంద్రబాబుకు మధ్యంతర బెయిల్ మంజూరు కావడంతో టీడీపీ శ్రేణులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. చంద్రబాబు మంగళవారం మధ్యాహ్నం నాలుగు గంటలకు రాజమహేంద్రవరం సెంట్రల్ జైలు నుంచి విడుదలయ్యారు. రాజమహేంద్రవరం సెంట్రల్ జైలు నుంచి ఎయిర్ పోర్టుకు చంద్రబాబు వెళతారు. అక్కడి నుంచి విజయవాడ వస్తారని చెబుతున్నారు. అక్కడి నుంచి హైదరాబాద్ చేరుకుని.. ఎల్వీ ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్‌లో ట్రీట్మెంట్ తీసుకుంటారని చెబుతున్నారు. ఇక్కడ మరో వాదన కూడా వినిపిస్తోంది.. రాజమహేంద్రవరం నుంచి తిరుపతి వెళతారని.. తిరుమల శ్రీవారిని దర్శించుకుని హైదరాబాద్ ఆస్పత్రిలో చేరతారని కూడా చెబుతున్నారు. దీనిపై క్లారిటీ రావాల్సి ఉంది. మరోవైపు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్, ఆయన సతీమణి బ్రాహ్మణి రాజమహేంద్రవరం చేరుకున్నారు.

మరోవైపు సీఐడీ తాజాగా నమోదు చేసిన మద్యం కేసులో టీడీపీ అధినేత చంద్రబాబుకు ముందస్తు బెయిల్ ఇవ్వాలంటూ లాయర్లు లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. అయితే పిటిషన్‌ను హైకోర్టు అనుమతించింది.. మధ్యాహ్నం 2.15 గంటలకు విచారణ జరగనుంది. అయితే మెడికల్ గ్రౌండ్‌లో చంద్రబాబు మధ్యంతర బెయిల్ పిటిషన్‌పై విడుదల అవుతున్నందున మరో కేసులో అరెస్ట్ చేసే అవకాశం లేదని న్యాయ నిపుణులు చెబుతున్నారు. మరోవైపు చంద్రబాబుకు మధ్యంతర బెయిల్ మంజూరు కావడంతో టీడీపీ శ్రేణులు రాష్ట్రవ్యాప్తంగా బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకుంటున్నారు.

## మార్కెట్ కమిటీ చైర్మన్ సూర్యనారాయణ పదవి కాలం పొడిగింపు



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలతో భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు అయిన గౌ ముత్తంశెట్టి శ్రీనివాసరావు తోడ్పాటు తో గతంలో భీమిలి నియోజకవర్గం మార్కెట్ కమిటీ చైర్మన్ ఎలమంచిలి సూర్య నారాయణ గారిని నియమించడం జరిగింది ఆయన పదవి కాలం ముగింపు దశకు చేరుకున్న తరుణంలో సీనియర్ నాయకులు అయిన యలమంచిలి సూర్యనారాయణ ని మరల అదే పదవిలో కొనసాంగేచేలా ప్రభుత్వం నుంచి అందిన నియామక ఉత్తర్వులు ను ఈరోజు అవంతి శ్రీనివాసరావు చేతులు మీదుగా ఆయన అందుకోవడం జరిగిందిలి

మరల తన చైర్మన్ పదవిని కొనసాగించడానికి సంపూర్ణ సహకారాలు అందించిన యంయల్ఏ అవంతి శ్రీనివాసరావు కి ఇంచార్జ్ మహేష్ కి భీమిలి నియోజకవర్గం వైసిపి నాయకులు కు యలమంచిలి సూర్యనారాయణ సంతోషంతో దన్యవాదాలు తెలిపారు.




VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 9949413661, Simhachalam : Cell: 96660 15921, Pardwada : Cell: 77804 33919, ,
Cheedikaada : Cell: 97686 33999, Vsp City : 8885687610, VSP : 7981904385, 8885687610, Maddilapalem : 9966708776, Yelamanchili : 9441356676